Issued on 11-2-'59



Volume XIX

No. 2

25th November, 1958.
(Tuesday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

NOTE: *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II – Proceedings other than Questions and* [illegible]]

OFFICIAL REPORT

Second day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 25th November, 195[illegible]

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, [illegible] ప్రస్తావిస్తున్న సమయంలో [illegible] "వారు కొంతకాలం [illegible]" [illegible] అని చెప్పారు. [illegible] వెలుపకు [illegible] చేస్తున్నాను. ... ... [illegible] చెప్పినాను.

[illegible] (శ్రీ వి. వెంకటరావు) : ... ...

శ్రీ ఎస్. ఓ. వెంకటరామనాయుడు ([illegible]) : అధ్యక్షా, M L A [illegible] వార్త వచ్చినది. అది [illegible] నేను భావించుచున్నాను. [illegible] చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మేము గాని, మా ఆఫీసు గాని [illegible] లేదు. మెంబర్లకు పంపించటం [illegible] పుంటారు. I don't like that the Press also should interfere in such matter.

... Expunged as ordered by the Chair.

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు): అద్దెకిచ్చినమాట నిజమో కాదో దర్యాప్తు చేయించారా ?

మిస్టర్ స్పీకర్: దర్యాప్తు చేయించగా కొంతమంది ఇచ్చినట్లు తెలిసినది. దానికి తీసుకోవలసిన చర్యనుగురించి ముఖ్యమంత్రిగారు, ఇతరపార్టీ నాయకులు, హౌస్ కమిటీలోని సభ్యులు చర్చించి నిర్ణయిస్తారు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా! పరిహాసాలకుకూడ పరిమితి వుండాలని మీకు మనవిచేస్తున్నాను మంత్రుల, సభ్యులమధ్య ఎప్పుడైనా ఒకటి, రెండుపర్యాయములు హాస్యములు వుండవచ్చును. కాని వాటికి పరిమితికూడ వుండాలి. వావిలాల గోపాలకృష్ణయ్యగారిని గురించి మాట్లాడుతూ కళా వెంకటరావుగారు * * * పల్కిన వాక్యం మన రికార్డులో వుండవలసిన వాక్యం కాదని మీకు, మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఆ వాక్యాన్ని మంత్రిగారు పరిహాసముగా మాట్లాడి వుండవచ్చు. కాని అది సభకు గౌరవప్రదం కాదని, దానిని రికార్డునుంచి తొలగించటానికి మంత్రిగారు ఒప్పుకోవాలని నేను మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు: వావిలాల గోపాలకృష్ణయ్యగారు అది తప్పని చెబితే నేను క్షమాపణ కోరుకుంటాను. వారు తీసివేయమని కోరితే నాకు అభ్యంతరంలేదు.

మిస్టర్ స్పీకర్: ఆ portion అంతా వదిలేయండి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి): అధ్యక్షా! హాస్యాలకు కూడా limit వుండాలని నేను అంగీకరిస్తున్నాను. పరిహాసాలు ఎక్కువగా వుండటం అన్ని పార్టీలకుమంచిదికాదు. కనుక మీరు వాటిని కంట్రోలుచేస్తూ వుండాలని నేను కోరుతున్నాను.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Notification issued under Sub-Section (1) of Section 19 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952).

Sri N. Sanjeeva Reddy: I beg to lay on the Table of the House under sub-section (2) of Section 19 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952), a copy of

* * * Expunged as ordered by the Chair.

the notification issued under sub-section (1) of Section 19 of the said Act, published in Part-I Extraordinary of the Andhra Pradesh Gazette, dated 15th April, 1958.

Andhra Pradesh Commercial Crops Assessment Rules, 1958

Sri Kala Venkata Rao: I beg to lay on the Table of the House under Section 7 (2) of the Andhra Pradesh Commercial Crops (Assessment) Act 1957, a copy of the Andhra Pradesh Commercial Crops (Assessment) Rules, 1958 published in the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 29th May, 1958.

Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957.

The Minister for Finance (Sri K. Brahmananda Reddy): I beg to lay on the Table of the House under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 published at pages 60-61 of the Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette, dated 27th February, 1958.

Mr. Speaker: The papers are laid on the Table of the House.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker: I have to announce to the House the decisions of the Business Advisory Committee The Committee decided to take up business in the following order:

Osmania University Bill, as reported by the Joint Select Committee; Andhra University (Amendment) Bill, as reported by the Joint Select Committee; Sri Venkateswara University Bill, as reported by the Joint Select Committee; [illegible] అయిపోతాయి — [illegible] [illegible] 8-12-58 [illegible] Madras District Board Amendment Bill and other Revenue Bills [illegible] రావుగారు తయారుగా వుండాలన్నమాట.

శ్రీ కె వెంకటరావు: మూడు రోజులేనా?

మిస్టర్ స్పీకర్: తర్వాత వస్తాయి. మళ్ళీచూస్తాము. 4 వ తారీకు non-official day. 5 వ తారీకున Bills to replace ordinances. అంతవరకు వేశాము. తక్కినవి తర్వాత చూస్తాము. ఉదయం 9 గంటలు మొదలుకొని మధ్యాహ్నం 1-00 గంట వరకు సమావేశం జరుపాలని నిన్న ఒక decision తీసుకొన్నాము

The Committee decided that the full period of 5 days for general discussion of the budget and 20 days for discussion on voting of demands should be allowed for the next budget.

మన Rules లో ఎంత time వ్వాలని వుందో అంతకు తగ్గించకుండా మెంబర్లు మాట్లాడడానికి అవకాశము కలుగజేస్తాము గనుక తమరు తేదీలు నిర్ణయించేటపుడు ఆ ప్రకారంగా అవకాశము కలుగజేయడానికి ఇప్పటి నుంచే చర్య తీసుకొనవలెనని కోరుచున్నాను.

For this purpose, the Committee also decided that the usual dates for budget discussion should be advanced.

ముఖ్యమంత్రిగారు కూడా అప్పుడు వున్నారు.

"The Committee decided to finalise the further programme of the Assembly beyond 5th December at another meeting of the Committee to be called."

The Committee decided to have informal discussion on the Cows and She-Buffaloes Slaughter Prohibition Bill. But I must tell the people who are agitating about this Bill something.

ఇక్కడ లెజిస్లేటివ్ అసెంబ్లీలో చదువుతూవుంటే అవతల ఉపవాసాలు చేయడము, అల్లర్లు చేయడం, పెద్దగా టెలిగ్రాములు పంపించడము అనవసరమైన పని. అది serious గా శాసనసభ ఎదుట వున్నది Select Committee వున్నది. కష్టసుఖాలు చూస్తున్నారు. ఆ ప్రకారంగా వస్తుందే కాని ఒత్తిడిచేసి యీ ప్రభుత్వాన్ని కాని, అసెంబ్లీని కాని లొంగదీయడము తప్పు ఉపవాసము చేస్తాము కనుక యీ మాదిరిగా చేయాలి అని అనడము తప్పు. కాబట్టి ఈ ఉపవాసము చేసేవారికి, ఈ అల్లర్లు చేసేవారికి కూడా నేను ఈ సభావేదక నుంచి చెప్పేదేమిటంటే, అదంతా మానివేస్తే తప్పకుండా సహాయకరంగా వుంటుంది. కానీ కొన్ని శతాబ్దాలనుంచి వస్తున్నది. ఆవులను చంపడమనేది. అన్ని పార్టీలు, అందరు వ్యక్తులు కూడా దానికి అననుకూలంగా వున్నారు.

అయితే కొన్ని కష్టసుఖాలను జాగ్రత్తగా ఆలోచించాలి. ... ... గోళము చేయకమువల్ల ఏమీ లాభములేదు. ... ... వారికి నేను మనవిచేయవలసియున్నది.

Sri P. Sundarayya raised the point whether the Government were in order in issuing ordinances as, in his opinion, the Assembly was in session from the date on which the Governor called the meeting of the Assembly. We shall go into the matter more carefully.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): సభ ఎంతవరకు జరుగుతుందో తమరు సెలవిస్తారా ?

మిస్టర్ స్పీకర్: బహుశా డిసెంబర్ 20, 21 వరకు వుంటుందను కుంటాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: 15–20 తేదీల మధ్య ఐపోతుందనుకుంటాను. Work యొక్క progress ను బట్టి చూడవలసియున్నది. నిన్న అయిపోవలసిన బిల్లును యీ రోజుకు వాయిదా వేసుకున్నాము. Programme fix up చేసు కుంటాము కాని programme ప్రకారం నడుస్తుందని చెప్పడానికి వీలులేదు. 15–20 తేదీల మధ్య అయిపోవచ్చును.

శ్రీ ఎ. ఎరుకునాయుడు (సాలూరు-జనరల్): అధ్యక్షా, ఇప్పుడు కార్య క్రమము చెప్పారు, అందులో శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల వరదనష్టాల గురించి లేదు.

మిస్టర్ స్పీకర్: "Damage cused by the recent floods to property and lives of human beings in Cuddapah, Srikakulam and Vizag Districts" అనే విషయమై రత్నసభాపతిగారు, వావిలాల గోపాల కృష్ణయ్యగారు, గౌతు లచ్చన్నగారు ఇంకా కొంతమంది తీర్మానాలు యిచ్చారు. కొంతమంది Rule No.70 క్రిందతీర్మానంయిచ్చారు. కొంతమంది Rule No. 74 క్రిందయిచ్చారు. కొందరు Adjournment Motion క్రింద యిచ్చారు. అవన్నీ కలిపే తీసుకుందాము. చర్చ ఏ తేది పెట్టుకొందాము ?

శ్రీ కె. వెంకటరావు: తమరు నిర్ణయించిన తారీఖున పెట్టుకుందాము. Detailed statement యిస్తాము. దానిమీద చర్చ కావాలంటే అప్పుడు చూడ వచ్చును. రెండుమూడు రోజుల లోపల ఎప్పుడు వేసినా సరే.

మిస్టర్ స్పీకర్: 28 వ తేదీన వేస్తాము. ఆ తారీఖున తమరు వుంటారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఉండడానికి కాదండి. దీనిని 1 వ తేదీన తీసు కుంటే బాగుంటుందేమో ? ఒక్క స్టేట్‌మెంటుతోనే నిలువదిది. తర్వాత

దానిపైన కొంత చర్చకూడా జరుగుతుంది. కాబట్టి మిగిలిన work కు అడ్డు లేకుండా 1 వ తేదీన వేసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : లచ్చన్నగారికి అభ్యంతరమేమి లేదు కదా ?

Sri G. Latchanna : I have no objection, Sir.

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) : 1 వ తారీఖున వేసుకోవడము బాగుగనే వుంటుంది. కాని ఆ స్టేట్ మెంటు చాల దీర్ఘంగా వుంటే దానిని ముందే సైక్లోస్టయిల్ చేసి సభ్యులకు పంచిపెట్టితే కాలము కలిసివస్తుంది. సభ్యులు ఇంకా వివరాలు కావాలంటే మళ్ళీ ప్రశ్నలు వేయడానికి వీలు వుంటుంది. స్టేట్ మెంటు సైక్లోస్టయిల్ చేసి 1 వ తేదీ లోపల సభ్యులకు అంద జేయమని కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : తమరు యివ్వదలచుకొన్న స్టేట్ మెంటు సైక్లోస్టయిల్ చేసి సభ్యులకు అందజేస్తే బాగుంటుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, గతమాసములో 19, 20, 21 తేదీలలో తుపాను రావడము, ప్రత్యేకముగా నెల్లూరు జిల్లాలోను, ఇతరప్రాంతాలలోను అనగా కృష్ణా జిల్లాలోను కూడా కొంత నష్టము కావడము జరిగింది. దానిని గురించి కూడా స్టేట్ మెంట్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వాటన్నిటిని వ్రాతమూలకంగా పంపిస్తే మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ కె వెంకటరావు : ఈవేళ వచ్చిన వార్తలలో కూడా ఉత్తరాంధ్ర తీరములో వాన కురుస్తూనే ఉంది. దానిని గురించి కూడా స్టేట్ మెంట్ చేయమంటే ఎలా సాధ్యమౌతుంది ? ఇంకొక విషయము కూడా సభ్యులు గమనించాలి. Damage అంటే actual damage. వాన కురువడమువల్ల పంట చేలలో వున్న ధాన్యము కొంత కొట్టుకపోవచ్చును. ఈ facts అన్నీ కూడా damages క్రింద రావు. జలాధారాల గట్లు తెగిపోవడమువల్ల ఇసుక మేట వేయడం, ఊర్లు, ఇండ్లు కొట్టుకపోవడము—యిటువంటి వాటిని గురించి వివరాలన్నిటినీ తప్పకుండా మాకు తెలిసినంతవరకూ సభవారికి చెప్పుతాము. ఇంకా ఏమైనా వుంటే వారు చెప్పవచ్చును. దానికి తగిన చర్య ఏమి తీసికుంటామో మనవిచేస్తాము. సభ్యులు వేరే ఇతరవిషయాలను గురించి కూడా చెప్పవచ్చును. ఆ ప్రకారంగా చేయడానికి అభ్యంతరము లేదు.

మిస్టర్ స్పీకర్ : కొన్ని జిల్లాలలో బ్రహ్మాండమైన damages జరిగాయి. వాటిగురించి చర్చలో తీసుకుందాము. తక్కినవి short notice questions రూపంలో యిస్తే మంత్రిగారు సమాధానం తెప్పించి యిస్తారు.

శ్రీ పి. కోదండరామయ్య (పోలవరం): అధ్యక్షా! గోదావరి వరదకు సంబంధించిన నష్టాలుకూడా కలిపి ఆ statement లో చెపితే చాలా సంతోషిస్తాము.

మిస్టర్ స్పీకర్: ఇందులో కలపడానికి వీలులేదు.

శ్రీ కె. వెంకటరావు: ఆ విషయం సభవారికిముందే యిదివరకే చెప్పాను.

శ్రీ మహమ్మద్ తహస్సీల్ (భద్రాచలం - జనరల్): గోదావరివరద మూలంగా పంటలు చాలా దెబ్బతిన్నాయి కాబట్టి మంత్రిగారు దానిని గురించి కూడా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: అది తప్ప ప్రత్యేకవరద యేమీ రాలేదు. మామూలుగా వస్తున్నదేకదా ?

శ్రీ మహమ్మద్ తహస్సీల్: అధ్యక్షా! అది మామూలువరద కాదు. 1953 వ సంవత్సరం తరువాత ఈ సంవత్సరం వచ్చిన వరదలు చాలా పెద్దవి.

మిస్టర్ స్పీకర్: అది ప్రత్యేకంగా యివ్వండి.

శ్రీ కె. వెంకటరావు: గోదావరి వరదపోయి రెండుమాసముల పైచిలుకు అయిపోయింది. ఒక్క తెలంగాణాప్రాంతంలో కడం ప్రాజెక్టు దగ్గర జరిగిన వరదనష్టాలు తప్ప వేరేమీలేదు. నేను పుట్టకపూర్వం నూరు సంవత్సరాలనుండి గోదావరిలంకలు మునుగుతూనే వున్నాయి, గట్టుతెగి damage జరుగలేదు. తాత్కాలికంగా చేలు మునిగిన వాటికి remission యిస్తూనే వున్నారు. Routine కష్టాలను ఉత్ప్రేక్షించడంవల్ల extraordinary వరదనష్టాల విలువ తగ్గుతుంది. అది న్యాయంకాదు.

మిస్టర్ స్పీకర్: కొన్ని జిల్లాలలో జరిగిన వరదనష్టాలను గురించి notice వచ్చింది. అవి మాత్రమే యిందులో వస్తాయి తక్కిన వాటిగురించి short notice puestions ద్వారా భోగట్టా తెప్పించుకోవచ్చు.

Adjournment Motion Re:

Strike by the Students of V. R. College, Nellore (Not admitted).

* శ్రీ కె. వెంకటరెడ్డి (నందిపాడు): అధ్యక్షా, అక్టోబరు మొదటితేదినుంచి నెల్లూరు వి. ఆర్. కాలేజీ విద్యార్థులు దాదాపు 25 రోజులుగా సమ్మె సాగించారు. మొదటి 23 రోజుల వరకు మాత్రం శాంతియుతంగా సమ్మె జరిగిపోయింది. తరువాత 24, 25 తారీఖులలో విద్యార్థులు విచ్చలవిడిగా

తను యిష్టం వచ్చినట్లు ప్రవర్తించడం, ఆ కాలేజి కమిటీ సభ్యుల ఇండ్లమీదికి పోయి "రాజీనామా యిస్తాం" అనేవరకూ బలవంతంచేయడం, కాలేజి కమిటీ సెక్రటరీగారి కారు బద్దలుగా పగులకొట్టడం, రైల్వే స్టేషనుకు విపరీతంగా నష్టం కలిగించడం, రైళ్లను ఆపుచేయడం, యిలాంటి పనులను చేశారు. విద్యార్థులు కాదు గాని వారి వెనకాల కమ్యూనిష్టులు చేరి యీ అల్లరులను చేయించారు. దీనిలో పోలీసులు ఏ మాత్రం జోక్యం పెట్టుకోకుండా చూస్తూ ఊరుకున్నారు. ఆనాడు నెల్లూరులో ప్రభుత్వయంత్రం పని చేయలేదు అనుకున్నాం. ఎందు కంటే, రిక్షాలు లేవు, భోజన, ఫలహార హోటళ్ళు లేవు, ఎక్కడికైనా ప్రయాణం చేయడానికి బస్సులు లేకుండా పోయాయి. ఈ విధముగా చిల్లరి మూకలు అల్లరి చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది.

మిస్టర్ స్పీకర్ : స్థానిక అధికారులు అశ్రద్ధ చేశారా ?

శ్రీ కె. వెంకటరెడ్డి : స్థానికాధికారులు అశ్రద్ధ చేశారు. అలాంటప్పుడు జిల్లా సూపరింటెండెంటు శలవు పెట్టి పోయినట్లు తెలుస్తున్నది. ఆ పరిస్థితులలో జిల్లా సూపరింటెండెంటు శలవు పెట్టి పోవడంలో కూడా ఏదో కొంత అర్థం వుందనుకుంటాను. కమ్యూనిష్టులు కోరితే వెళ్లారో, తనంతటతానే వెళ్లారో తెలియదు. కాని ఆ రోజు చాలా ఘోరమైన పనులు జరిగినప్పటికీ ఏమాత్రం జోక్యం పెట్టుకోకుండా వున్నారు. ఈ నాటికీ, "ఇంక మన ఆస్తులు మన కుంటాయా? మన ప్రాణాలు మనకు దక్కుతాయా?" అనే భయం నెల్లూరు ప్రజలలో వుంది. దీనికి బాధ్యులెవరో తెలుసుకొని ఇకముందటువంటివి జరుగకుండా వుండడానికి మంత్రిగారు Public Enquiry Committeeని వేసి విచారణ చేయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ సుందరయ్యగారి పార్టీమీద ఆరోపణలు చేశారు కాబట్టి వారేమైనా చెప్పాలి.

శ్రీ పి. సుందరయ్య : విరామ తీర్మానంమీద మాట్లాడమంటారా?

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, ఈ motion ను allow చేశారా ?

Mr. Speaker: I am trying to find out whether it can be allowed as an adjournment motion or not.

శ్రీ యన్. పి. చెంగల్‌రాయనాయుడు : On a point of information, Sir, వారు కమ్యూనిస్టు పార్టీ అన్నారే గాని ఇక్కడున్న సభ్యులపైన చెప్పలేదు. కనుక personal explanation తో పనిలేదు.

మిస్టర్ స్పీకర్ : సరే.

*శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, నెల్లూరులో స్కూలు జీతాలు పెంచడం వల్ల విద్యార్థులు feel కావడం, దానిని గురించి శాంతియుతంగా కమిటీవారికి అంతా చెప్పుకోవడం, కమిటీ సభ్యులు హామీ యివ్వడంజరిగింది. ఇవన్నీ 'విశాలాంధ్ర'లో ప్రచురించిన వార్తలను బట్టి చెప్పడంలేదు; ఎందుకంటే "మిమ్ములను మీరు సమర్థించుకునే పత్రికనుండి చెప్పారు" అంటారు; కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా వ్రాసే 'జమీన్‌రైతు' పత్రికలో పడిన వార్తలనుబట్టి చెబుతున్నాను. విద్యార్థుల కోర్కె న్యాయమైనది కనుక జీతాలు తగ్గిస్తామని కమిటీవారిచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం మున్నగువిషయాలు 'జమీన్‌రైతు' పత్రికలో వచ్చాయి తరువాత 24, 25 తేదీలలో ఘటనలు జరిగాయి. రైళ్ళుఆపుచేశారనీ, రైల్వేస్టేషనుసామగ్రి బద్దలుచేశారనీ 'జమీన్‌రైతు' పత్రికలో వార్తలు వచ్చాయి మాకు చేరిన వార్తలనుబట్టికూడా రైళ్ళను ఆపుచేసినమాట వాస్తవమే. దానికి కమ్యూనిస్టులదే బాధ్యత అని "జమీన్ రైతు" పత్రిక, జిల్లా కాంగ్రెసు కమిటీ కూడా కమ్యూనిస్టు పార్టీపై అభాండాలు వేశారు దీని వెనుక కమ్యూనిస్టులున్నారని శాసనసభలో చెప్పేముందు ఈ అల్లరులన్నీ కాంగ్రెసు పార్టీలో ఒకముఠావారు ఎరొకముఠావారిని సాధించాలనే ఉద్దేశంతో చేయించారేమోనన్నది కూడ చూడవలసివుంది ఆ సంగతులన్నీ తేల్చడానికి అన్ని పార్టీల వారినీ విచారించే నిమిత్తం ఒక నిష్పాక్షికమైన కమిటీని వేస్తే నాకేమీ అభ్యంతరంలేదు

మిస్టర్ స్పీకర్: దీనిలో ఏ పార్టీమీదా allegations లేవు స్థానికాధికారుల లోపం వుందన్నారు అందువల్ల దీనిపై చర్చకు అనుమతిస్తున్నాను

శ్రీ పి. సుందరయ్య: ఉద్యోగస్తులు తమ విధులను నిర్వహించారా' లేదా అనే అంశంపై ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు ఉద్యోగస్తులను సమర్థించవలసిన పని నాదికాదు. కాని అక్కడ జరిగిన అల్లరులతో మా పార్టీకి యేమీ సంబంధం లేదని చెబుతున్నాను. విచారణ చేసుకోవచ్చు కాని ఆరోజు పరిస్థితిని అదుపులోనుంచి పోనివ్వకుండా ఏదో రకంగా పరిష్కారమార్గాన్ని కుదిర్చి కాల్పులు, లాఠీచార్జీలు యేమీ లేకుండా విద్యార్థులు సంతోషించే విధంగా సర్దుబాటు చేయడం జరిగింది. పరిస్థితులను పూర్తిగా విచారించకుండా ఏదో జరిగినదని, దానికి D. S. P., కలెక్టర్లు బాధ్యులనీ అర్థరహితంగా ఆరోపించడాన్ని నేను మాత్రం అంగీకరించడంలేదు.

శ్రీ జి. లచ్చన్న: అధ్యక్షా! On a point of order please ఇప్పుడు మనము చర్చించబోయేది విద్యార్థులు చేసే సమ్మె సబబు అవునా, కాదా అనియా? లేక విద్యార్థులు చేసిన సమ్మె ఫలితముగా బయలుదేరిన అల్లరులకు కమ్యూనిస్టులు కారకులు అవునా, కాదా అనియా? ఈ విషయము తెలుసు

కొనగోరుతున్నాను. పై రెండు విషయములపై కాకుండా స్థానికాధికారుల యొక్క అసమర్థత గురించి చర్చిస్తున్నామా ?

మిస్టర్ స్పీకర్ : I thought that it is fair to ask the Leader of the opposition to say some thing about this. వారు యీ సందర్భములో కమ్యూనిస్టులకు సంబంధములేదని జవాబు చెప్పినారు. అందుచేత యిందులో కమ్యూనిస్టులకు గాని, కాంగ్రెసుమురాలకు గాని మరి యే ఇతర పార్టీకి గాని సంబంధము లేదు. విద్యార్థుల సమ్మె ఫలితముగా జరిగిన అల్లర్లు, అకృత్యాలు చాలా శోచనీయమయినవి. అందుచేత యీ విషయము సభలో ప్రస్తావించి ఒక నిర్ణయము చేయడము సముచితమని భావించి స్థానిక శాసనసభ్యుల వద్ద నుంచి information సేకరించాలని వారిని మాట్లాడమని కోరినాను. అందుచేత యీ విషయములో ఏ పార్టీ ప్రమేయము లేదు. స్థానిక అధికారులు ఎంతవరకు బాధ్యులో తెలుసుకొనవలసి వున్నది.

శ్రీ కె. వెంకటరెడ్డి : కమ్యూనిస్టుల కిందులో ప్రమేయ మున్నదని కావాలంటే నేను ఋజువుచేస్తాను.

మిస్టర్ స్పీకర్ : దీనికి బాధ్యత యే పార్టీది కాదు. కాబట్టి బాధ్యతా రహితమయిన ఆరోపణలు చేస్తే అది irrelevent అవుతుంది. ఈ సభవారి ముందున్న ప్రశ్న యేమంటే స్థానికాధికారుల యొక్క అసమర్థత. విద్యార్థుల యొక్క దుష్ప్రవర్తన.

శ్రీ జి. లచ్చన్న : On a point of order, Sir. మనము యిప్పుడు చర్చిస్తున్న విషయమును గురించి సమాధానము చెప్పడానికి అవకాశము లేనప్పుడు అది చర్చించడము సబబుగాదని నా ఉద్దేశము.

మిస్టర్ స్పీకర్ : దీనిలో public importance ఉన్నది.

శ్రీ డి. కొండయ్య చౌదరి : అధ్యక్షా, ఒక విషయము అడుగుచున్నాను. ఒక విరామ తీర్మానమును ఆమోదించేటప్పుడు public importance ఒకటే కాకుండా urgency కూడ వున్నదా లేదా అన్నది తెలుసుకొని వుండాలి. ఇప్పుడు యీ విషయములో జిల్లా కలక్టరువారి మధ్యవర్తిత్వ తీర్పుకు ఒప్పుదల జరిగింది. జీతాలు పెంచినందువల్ల అసలు సమ్మె జరిగింది. అది ఉధృతము కావడానికి కారణమేమంటే, కాలేజీ కమిటీ తరపున సెక్రెటరీగారు స్కూలు ఫీజు తగ్గిస్తామని హామీ యిచ్చి ఆ హామీని నెఱవేర్చలేదు. ఈ సమ్మె మఱింత తీవ్రరూపము దాల్చివుండేడిది. కాని స్థానికాధికారుల presence of mind వల్ల, tact వల్ల యీ తీవ్రపరిస్థితి రాకుండా avert అయిపోయింది. ఈ సమయములో కలక్టరుగారి మధ్యవర్తిత్వం వల్ల పరిస్థితులు ప్రశాంతముగా

వున్నవి. అందుచేత యీ సమస్యకు urgency లేదు కాబట్టి యీ వాయిదా తీర్మానము ఆమోదించుటకు వీలులేదు.

*శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి): అధ్యక్షా, అసలు యీ వాయిదా తీర్మానము ఒక దురుద్దేశముతో యీ సభలో ప్రవేశపెట్టబడినది. ఈ వ్యవహారమంతా జరిగిపోయింది. ఇప్పుడు Conciliation Committee వేశినారు. కలెక్టరు గారు వివిధ కాలేజీలనుంచి రిపోర్టులు తెప్పించి పరిశీలిస్తున్నారు. ఈ సందర్భములో మొట్టమొదట కాలేజీ కమిటీవారు, కాంగ్రెసు ముఖ్యులవారు కలసి విద్యార్థులకు యిచ్చినవాగ్దానాలను భంగపుచ్చడముచేత విద్యార్థులలో సంచలనము కలిగినది. అందుచేత సమ్మెలు, హర్తాలు జరిగినవి. 20రోజులపాటు శాంతి యుతముగా జరిగిన సమ్మెను రెచ్చగొట్టే ఒక దురుద్దేశముతో కాలేజీకమిటీ వారు పన్నిన పన్నుగడ యిది. ఇప్పుడు ఆ తీర్పును కూడ College Committee వారికి అనుకూలముగా తీసుకొనిరావాలనే ఉద్దేశ్యముతో, ఇక్కడి అధికారులను black mail చేసే ఉద్దేశ్యముతో...(interruption)

మిస్టర్ స్పీకర్: ఇందులో దురుద్దేశమంటూ లేకపోవచ్చును. కాని విద్యార్థులు చేసిన అకృత్యములు చాలా serious matter అని, స్థానికసభ్యులు మాట్లాడడానికి అవకాశము యిచ్చినాను. ఇప్పుడు తత్సంబంధమయిన మంత్రి గారు గాని లేక ముఖ్యమంత్రిగారు గాని జవాబుయిస్తారు.

Sri N. Sanjeeva Reddy: It is a law and order problem. I am glad at least the leader of the opposition has recognised the existence of the Government.

వారు ఒక గౌరవ సభ్యునిపై ఆరోపణ చేస్తూ "Black-mail", దురుద్దేశము మొదలగు కఠినమయిన పదజాలము వాడుతున్నారు. అసలు చిన్న చిన్న పదాలు వాడినప్పుడే చాలా serious గా objections వచ్చుచున్నవి. అందుచేత యీ విషయము తాము గుర్తించకపోవడము చాలా విచారకరమయిన సంగతి.

Mr. Speaker: Mr. Yellamanda Reddy will please withdraw that word.

Sri G. Yellamanda Reddy: I am withdrawing Sir.

శ్రీ పి. బాసిరెడ్డి (పులివెందల): "దురుద్దేశము" అన్న పదము కూడ objectionable అని మనవిచేస్తున్నాను. I want a ruling whether an hon'ble member can impute improper notice on others.

మిస్టర్ స్పీకర్: "దురుద్దేశము" అన్న పదము వాడవచ్చును. అదేమంత serious కాదు. Black-mail అంటే తప్పు.

శ్రీ జి. యల్లమందారెడ్డి : ఈ సమస్య కలెక్టరువారి అధ్వర్యమున మధ్య వర్తిత్వ పరిష్కారానికి అప్పగింత చేయబడినది. అందుచేత ముఖ్యమంత్రిగారు తమ opinion ను express చేయవలసి వుంటుంది.

Mr. Speaker: The views of the Chief Minister shall be heard.

శ్రీ జి యల్లామందారెడ్డి. కలెక్టరుగారు పరిశీలిస్తున్నారనే సమాచారము నేను యిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది serious matter గా భావించబడినందువల్లనే దీనిపై చర్చకు అవకాశము యివ్వబడినది. పార్టీల ప్రసక్తి యిందులో లేవద్దని కోరుచున్నాను. చివరన Chief Minister గారు గాని, Education Minister గారు గాని జవాబు యిస్తారు.

శ్రీ ఎమ్ వెంకటరాజు (బాపట్ల) : అధ్యక్షా! ఈ సమ్మె ఫలితముగా జరిగిన అల్లర్లలో రైళ్ళు ఆపివేయడము, రిక్షాలు లేకుండా చేయడము, హర్తాళ్లు జేయించడము మొదలగు అకృత్యాలు జరుపబడినవి ఈ విషయము దర్యాప్తు చేయుడానికే యీ విరామతీర్మానము ప్రవేశపెట్టబడినది. ఈ దౌర్జన్యచర్యలు సాగుతున్నప్పుడు స్థానికాధికారులు ఏమి చేస్తున్నారో కూడ తెలియదు. Students కు fees reduce చేస్తామని యిచ్చిన వాగ్దానాలను భంగపుచ్చడము అనేదే చాలా urgent వ్యవహారము. అందుచేత దీనిపై సమగ్రమయిన చర్చకు అవకాశము యివ్వాలని కోరుచున్నాను

Mr. Speaker: I agree with him. Let us have the complete picture. I don't want to come to any conclusion.

*శ్రీ యమ్ యస్. రాజలింగము (చిల్లంచెర్ల) : Adjournment motion విషయములో ఒక సాంప్రదాయమును పాటించడము బాగా వుంటుందని మనవి చేస్తున్నాను. Adjournment motion అమోదించబోయేముందు 'Public importance' 'Urgency' యీ రెండు వుండాలి. రెండు వున్నవో, లేవో పరిశీలించే discretion మీకు వున్నది. ఈ వ్యవహారములోని సత్యాసత్యము లను పరిశీలించి యిందులో పార్టీ ప్రమేయాలు ఎంతవరకున్నవో తెలుసుకొని Chief Minister గారు on the Floor of the House ఒక statement యివ్వ వలసివుంటుంది. ఇది Parliamentary Convention కు అనుగుణ్యముగా వుంటుంది. కాని దీనికి భిన్నముగా అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నవి.

మిస్టర్ స్పీకర్ : Parliamentary Convention సంగతి నేను పరిశీలిస్తాను. Now, the Hon. Chief Minister will please give his opinion in the matter.

శ్రీ బసవమానయ్య : On a point of order, Sir. ఇప్పుడు ఒక adjournment motion సభ ముందుకు వచ్చింది. అయితే rules ప్రకారము దానిని allow చేయడమా disallow చేయడమా అన్న దానిమీద చర్చ జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ : Allow చేయలేదు. Disallow చేయలేదు.

* శ్రీ యన్. సంజీవరెడ్డి : నాకు ఆక్షేపణ ఏమీలేదు. తీర్మానాన్ని ప్రతిపాదించిన వారు Communists అని పేరు ఉదహరించినారు. కాంగ్రెసులోని ముఠాలవల్ల వచ్చిందని శ్రీ సుందరయ్య అన్నారు. అయితే కొంతమంది కాంగ్రెసు వాదులవల్ల వచ్చివుండవచ్చునని మీరు అనవచ్చును. కాని ఇది ఒక principle గా enunciate చేసిన తరువాత దానిని follow కావలెను కదా, కమ్యూనిస్టుల పేరు mention చేశారు కాబట్టి సుందరయ్యగారు బదులు చెప్పమన్నారు. I am the Leader of the House. As a Leader of the House I am speaking. నేను పార్టీ తరపున మాట్లాడడం లేదు. గవర్నమెంటు తరపున మాట్లాడుతున్నాను. In fairness to the Congress, కాంగ్రెసు ప్రతినిధి ఎవరైనా మాట్లాడాలి కాని నేను మాట్లాడడానికి వీలులేదు. You can nominate somebody to reply. దానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వున్నాడు. I am an elected man. అయినా ఇది normal method ను కొంచెము దాటిపోయినదేమోనని నా అభిప్రాయము. ఎప్పుడయినా ఇలాంటి సందర్భాలు వస్తే 'కాంగ్రెసువారే చేశారు' అని అంటారు. అప్పుడు కాంగ్రెసు వారిని పిలువవలసివస్తుంది తాము ఏదో నిర్ణయము యిచ్చారు.

మిస్టర్ స్పీకర్ : ఈ సందర్భములో ఆ మాట లేదు.

శ్రీ యన్ సంజీవరెడ్డి : లేదు కాబట్టి ఉపన్యాసములలో చెబుతూ వుంటారు. వారు opposition party వారు కనుక Congress ను గురించి చెప్పక తప్పదు. ఇవతలవారు Communists ను గురించి చెప్పక తప్పదుకదా. కమ్యూనిస్టులు కాదని సుందరయ్యగారు mention చేశారు. కాబట్టి కాంగ్రెసును గురించి mention చేయడము కూడా out of the scope అవుతుందేమో నని అనుకొంటాను. కాంగ్రెసు పేరు mention చేసినపుడల్లా ఆయన మాట్లాడ్డము చాల ప్రమాదకరమైన విషయము.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, సభానాయకులు వారు తీసుకొనిన చర్యల గురించి చర్చిస్తున్నారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : అన్నీ చర్చిస్తాము. నెల్లూరు విషయము వారు చెప్పారు. దానిని గురించి ముందుగా నాకు notice ఇచ్చివుంటే ఇంకా facts

ఇవ్వగలిగేవాడిని. అయినా ఈ విషయము గురించి నాకు తెలుసు. ఎప్పుడో జరిగిన విషయము ఇది. అర్జంటు విషయముకాదు. ఇప్పుడు చర్చ జరుగక పోయినా అంత ప్రమాదమేమీలేదు. కాబట్టి adjournment motion గా తీసు కొనవలసిన విషయము కానేకాదు. Students ను కమ్యూనిస్టులు రెచ్చ గొట్టారు అని అన్నారు. Students were not in the picture on that day. రౌడీలు మాత్రమే వున్నారు. 200 మందో, 800 మందో విద్యార్థులు వున్నా వారు అప్పుడే వెళ్ళిపోయారు. Damage చేయుటకు రెచ్చగొట్టారు అన్న విషయములోనికి నేను పోదలచుకొనలేదు. రౌడీలు Station వద్దకు పోయి కొంత అల్లరిచేశారు. Signals ను రాళ్లుపెట్టి కొట్టి పాడుచేసి Government property కి కొంత నష్టము కలుగచేశారు. Students పైన అపవాదు వేయడము మంచిదికాదు. జీతాలు తగ్గించాలని విద్యార్థులు మెంబర్ల ఇళ్లకు వెళ్ళి అడిగారు. తరువాత నేను నెల్లూరు వెళ్ళాను. దీనిని సాకుగాతీసుకొని కొంత మంది రౌడీలు Government property ని పాడుచేశారు. 4, 5 వేల రూపా యలు నష్టము కలుగజేశారు. ఇది ఏ ఒక్కరికి మాత్రమే discredit కాదు. అందరికీ discredit. ఇటువంటి చర్యలు ఇకముందు జరుగకుండా చూడడము అందరి బాధ్యత. ఆ సమయములో కొన్ని చర్యలు తీసుకొన్నారు. ఇవన్నీ అక్కడ జరుగుతుండగానే నాకు సమాచారము అందినది. నేను జవహర్‌లాల్ గారితో meetings కు పోతున్నపుడు వారితో కూడ ఈ విషయము చెప్పాను. సాయంత్రము లోపలనే అంతా చల్లబడిపోయింది. ఆఫీసర్లు అంతా అక్కడకు పోయారు. D.S.P. అక్కడలేరు. ఇటువంటి సమయములో D.S.P. సెలవులో పోయి మద్రాసులో కూర్చొన్నందుకు ప్రభుత్వము విచారణ చేయిస్తున్నది. ఇటువంటి circumstances వస్తాయని తెలిసివుండికూడ సెలవుమీదవెళ్ళడం అంత మంచిది కాదేమోనని మాకు అనిపించింది. అయినా Dy. S. P. గారు, Collector గారు సరియైన చర్యలుతీసుకొన్నారు. వారు tactful గా చర్యలుతీసు కొన్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఇకముందు ఇలాంటిప్రమాదాలు రాకుండఉండడానికి అందరు ప్రయత్నిస్తే బాగుంటుందని అనుకుంటాను. College fees పెంచారు. నేను నెల్లూరుకు పోయినపుడు విద్యార్థులు నావద్దకు వచ్చారు. అప్పుడు నేను వారితో చెప్పాను. 10 రూ. లు హెచ్చించడమా, తగ్గించడమా అన్నది ప్రశ్నకాదు. హెచ్చించడమువల్ల బాధ వారి తల్లిదండ్రు లకుకాని, విద్యార్థులకుకాదు. వారి తల్లిదండ్రులు, కమిటీవారు కలిసి మాట్లాడు కొంటే బాగుంటుంది. కాని విద్యార్థులు దీనిలో పాల్గొనడం బాగులేదు అని చెప్పాను. ఒక విద్యార్థి తండ్రి నా వద్దకు వస్తే ఆయనతో "తాము దయచేసి తమ పిల్లలను కాలేజీకి పంపండి. కమిటీని మీరు కలుసుకొని మాట్లా

డండి" అని చెప్పాను. ఆ విధముగా విద్యార్థుల తండ్రులు కలుగజేసుకొన వలయును కాని కొంతమంది రౌడీలు నష్టమును కలుగచేస్తే అది అంతా నష్టమే.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంటు తరఫున తీసుకొన్న చర్యలు చెప్తున్నారు.

Sri N. Sanjeeva Reddy: There is no point for adjournment.

మిస్టర్ స్పీకర్ : దీనిలో public importance ఉన్నదనడంలో సందేహం లేదు. అసెంబ్లీ లేనపుడు ఈ సంఘటనలు జరిగినవి ఇప్పుడు అసెంబ్లీ సమావేశమవడముతో చర్చించడానికి అధికారము ఉంది. కొంతవరకు students లోప మున్నా నష్టమంతా రౌడీలవల్ల జరిగిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందువల్ల దీనికి adjournment motion అవసరంలేదు. In view of the hon. Chief Minister's statement every necessary step has been taken by the Government and the situation is under control. Everything is calm. Therefore no adjournment motion needbe allowed. Therefore I disallow the adjournment motion.

GOVERNMENT BILL

The Andhra University (Extension of term of office of Vice-Chancellor) Bill, 1958.

Sri S. B. P. Pattabhirama Rao: Mr. Speaker Sir, the Government have taken note of all that took place yesterday in this House and in consequence, I beg to move the following three amendments:

For the existing Long Title, substitute the following:

"A Bill to extend the term of office of the present Vice-Chancellor of the Andhra University."

Clause 1.

For Clause 1, substitute the following:

"This Act may be called the Andhra University (Extension of term of office of Viçe-Chancellor) Act, 1958."

Clause 2.

Omit the words "as amended by this Section."

Mr. Speaker : Motion moved.

*శ్రీ బి. రత్న సభాపతి (బద్వేల్) : నిన్న దీనిమీద చర్చ జరిగింది ఈ బిల్లు తీసుకొని వచ్చిన తరువాత ఇది regular procedure కు వ్యతిరేకముగా వుందని ఒప్పుకొన్నారు. ఈ బిల్లు rules కు వ్యతిరేకముగా వుందని ఆపు చేశారు. మరల ఎట్లా తీసుకొని వస్తున్నారు ?

మిస్టర్ స్పీకర్ : ఎవరు drop చేశారు? drop చేయలేదు.

శ్రీ బి. రత్న సభాపతి : ఈ నోటీసు ఎట్లా వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : నేను allow చేశాను ? I have the power to allow the amendments at any stage particularly when they are clerical or technical. Clerical or technical అనేదితప్పు దీనిలో ఏమీ లేదు. అందరూ ఒప్పుకొన్నదే. మీరు pass చేస్తే చేయండి. లేకపోతే కొట్టివేయండి, ఏమయినా చేయండి. I have allowed it.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట) : ఇప్పుడు వచ్చిన అమెండ్ మెంట్స్ కొత్త బిల్లుకు కాదు. నిన్నటి బిల్లు వారు విత్‌డ్రా చేయలేదు. నిన్నటి బిల్లు అట్లానే ఉన్నది. నిన్నటి బిల్లు ఫారమ్ కొంచెం తప్పుగా ఉన్నదనే ఉద్దేశంతో, ఆ ఫారమ్‌ను చక్కచేయటానికి వారు అమెండ్‌మెంట్స్ తెస్తున్నారు. ఈ బిల్లుకు వారూ అమెండ్‌మెంట్స్ తేవచ్చు ; మేమూ తేవచ్చును. కాబట్టి వీటిని అమెండ్‌మెంట్స్‌గా పరిగణింపవలెను. ఇది కొత్త బిల్లు కాదు కనుక దీనికి ఏమీ ఆక్షేపణ లేదని నా అభిప్రాయము, ఇప్పుడు ఉన్నట్టి బిల్లును మొదట కన్‌సిడర్ చేసి, తర్వాత అమెండ్‌మెంట్స్ తీసుకోవచ్చును.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : నిన్నటి బిల్లు పేరు 'The Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958" ఇది కేవలం సవరణ మాత్రమే. ఇవాళ ఉన్న బిల్లు పేరు "A Bill to extend the term of office of the present Vice-Chancellor of the Andhra University" కాబట్టి ఇది ఒరిజినల్ బిల్లు మాత్రమే అవుతుంది. ఇది సవరణ బిల్లు మాత్రం కాదు. నిన్నటి బిల్లు తాలూకు స్కోప్ వేరు ; ఇవాళ బిల్లు తాలూకు స్కోప్ వేరు. నిన్నటిది సవరణ బిల్లు ఇవాళ్టిది సమగ్రమైన బిల్లు. "నిన్నటి బిల్లు ఏమైంది, యీ బిల్లు వచ్చింది" అని అడగటములో సభాపతిగారికి ఒక కారణం ఉంది. అది సరైంది. ఇది కొత్తబిల్లుఅయితే, రూల్సుప్రకారంగా,

తిరిగి గెజిట్ పబ్లికేషన్ చేయవలసిఉన్నది దానికి తిరిగి నోటీసు ఇవ్వవలసి ఉంటుంది. తర్వాత మాత్రమే దీనిని చర్చ చేయటానికి అవకాశం ఉంటుంది. అంతేగాని, నోటీసు ఇవ్వకుండా, గెజిట్‌లో పబ్లిష్ చేయకుండా, రూల్సును వ్యతిరేకించి యీ బిల్లును ప్రవేశపెట్టటానికి వీలులేదు. దీనిని టెక్నికల్ విషయంగా తీసుకొన్నాము కాబట్టి. ఇది సంపూర్ణమైన టెక్నికల్ విషయంగా తేల్చవలసిఉన్నది అని నేను మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు. ఎందువల్లనంటే, వారు యీ బిల్లును కొత్త బిల్లుగా ఇప్పుడు రూపొందించటంలేదు.

శ్రీ బి. రత్నసభాపతి : ఇందులో "Notice has been received of the following Government Bill" అని అన్నారు. నిన్నటి బిల్లు అట్లాగే ఉన్నదన్నారు. ఇది వేరే బిల్లు అన్నారు ఈ రెండూ ఒకే బిల్లుగా ఎలా అవుతుందని నా ప్రశ్న. ఇది ఇప్పుడు ఒక ప్రత్యేకమైన బిల్లుగా వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : రాలేదండి మీరు చెప్పినదానిని నేను ఒప్పుకోను. ఇది కొత్త బిల్లు ఏమీకాదు. It is simply said : "Notice has been received of the following Government Bills" and amendments are given.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, ఇప్పుడు యీ బిల్లుయొక్క పేరు మారిపోయింది. ఈ బిల్లుయొక్క సబ్‌స్టెన్స్, ఆశయం ఒకటి కావచ్చును. అది వేరే విషయం. అసలు, మన ప్రొసీజర్ అంతా టెక్నికేలిటీ మీద ఆధారపడిఉంటుంది. ఉదాహరణకు—ఆరురోజులకు ప్రకటన కావాలని ఉంది. ఆరు రోజులకు ప్రకటన కాకపోతే, మీరు అనుమతిఇస్తే తప్ప దానిని ముట్టుకోటానికి వీలులేదు. కాని, కొన్ని సందర్భాలలో గెజిట్ నోటిఫికేషన్ అయితీరాలంటాము. కాని, దాదాపు ఆ సబ్జక్ట్‌ను మనమంతా అంగీకరించవచ్చు. కాని గెజిట్ నోటిఫికేషన్ కాలేదనే టెక్నికల్ పాయింట్ అర్థం వస్తుంది. ఇప్పుడు మీరు, "ఇది టెక్నికల్ గాదు, క్లెరికల్ గాదు పొరపాటుగా ఉందేమోగాని అసలు సబ్‌స్టెన్స్‌లో ఏమీ తేడా లేదు" అని సెలవిచ్చారు. తమతోటి మేము పూర్తిగా అంగీకరిస్తున్నాము. క్లెరికల్ మిస్టేక్ అయితేనే మనం మార్చగలము గాని, టెక్నికల్ పొరపాటు అయితే, మొత్తంగా టెక్నికల్‌గా ఉన్నటువంటి ప్రొసీజర్ అంతా అమలుజరపాల్సిందే. అంతేగాని అది టెక్నికల్‌గా ఉన్నది కనుక, దానిని మారుస్తామని అనటానికి మనకు అవకాశములేదు. ఆ అవకాశమేఉంటే, అసలు యీ రూల్సు, ప్రొసీజర్ అంతా అనవసరము అవుతుంది. ప్రొసీజర్‌లో టెక్నికల్ పాయింట్స్‌ను మీట్ కావటానికి, ఎక్కడైనా చిక్కులు వస్తే, ఆ చిక్కులను సర్దుకోవటానికి, మళ్ళీ టెక్నికల్‌గానే సర్దుకోవలసి ఉంటుంది.

టెక్నికల్ పాయింటులో పొరపాటు ఉన్నదని తమరుకూడా అంగీకరించారు. కనుక ఇప్పుడు ఉన్నది క్లెరికల్ మిస్టేక్ కాదు. 'కామా' వేయవలసినచోట 'ఫుల్‌స్టాప్' వేయటమో, 'ఫుల్‌స్టాప్' వేయవలసినచోట 'కామా' వేయటమో, లేదా 'Yes' అని అనవలసినచోట అచ్చు పొరపాటుగా 'No' అని పడితేనో— అట్లాంటివి పొరపాటున జరిగితే, అవి క్లరికల్ మిస్టేక్స్ అవుతాయి. కాని ఇది క్లరికల్ మిస్టేక్ కాదు. అది డ్రాఫ్ట్ మిస్టేక్ కాదు. డ్రాఫ్ట్‌లో ఉన్న పొరపాట్లు ఇప్పుడు మనం దిద్దుకొన్నాము. డ్రాఫ్ట్‌ను మనం ఎప్పుడైతే దిద్దటానికి ప్రయత్నించామో, అప్పుడు అది 'New Bill' అవుతుందే గాని, పాత బిల్లును సరిదిద్దటం కాదు. మొట్టమొదట యీ బిల్లుకు పేరు, "A Bill further to amend the Andhra University Act, 1925 for a certain purpose" అని పెట్టారు. కాని ఇప్పుడు అది మారిపోయింది.

మిస్టర్ స్పీకర్ : శ్రీరామమూర్తిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశారు, అది నేను కొట్టేశాను. మళ్ళీ అదే పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీరు రైజ్ చేస్తున్నారు. దానికి కూడా నేను అదే సమాధానం చెబుతున్నాను. కనుక ఇప్పుడు మీరు చెప్పింది చాలు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు చెప్పిన పాయింట్స్‌కన్నా నేను ఎక్కువ వివరాలు చెబుతున్నాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఒకటే గాని, ఆర్గ్యుమెంట్స్‌లో తేడా ఉండవచ్చు. కోర్టుకు వెళ్ళినపుడు కేసు ఒకటే ఉంటుంది కాని ప్లీడర్స్‌ను మార్చుకొంటూంటారు.

మిస్టర్ స్పీకర్ : జడ్జిమెంట్ చెప్పకముందు. కాని నేను జడ్జిమెంట్ చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, అసలు బిల్లురూపంలో మొట్టమొదట మార్పు వచ్చింది. దాని టైటిల్‌లో కూడా మార్పు వచ్చింది. "Andhra Pradesh Amendment Bill" అని ఇదివరకు ఉన్నది. అది ఇప్పుడు పోయి "(Extension of term of office of Vice-Chancellor) Bill" అని వచ్చింది. ఈ రెండు ఎప్పుడైతే మార్చబడినవో, అప్పుడు యీ బిల్లులో మేజర్‌గా మార్పులు వచ్చాయి అన్నమాట. కనుక ఇది ఇప్పుడు రావటానికి వీలులేదు. ఈ రెండు పాయింట్స్ తమరు చిత్తగించాలని నా కోరిక. కనుక ఇది కొత్తబిల్లు కాదు అని అనటానికి వీలులేదు. ఇదివరకు ఒక సారి ఇట్లాగే వచ్చింది. మద్రాసులో "మోటార్ వెహికిల్స్ యాక్టు" అని Act వచ్చింది....

మిస్టర్ స్పీకర్ : అవునా [illegible] నీకు ఏదైనా కోర్ట్ [illegible] చదవండి—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : [illegible] మార్చుతున్నా, objects లో [illegible] వచ్చినా, అది కొత్త [illegible]

మిస్టర్ స్పీకర్ : ఆ విధంగా [illegible] Ray's [illegible] కోర్ట్ చేయండి. ఆ విధంగా [illegible] చెప్పదలిస్తే, ఆ విషయాన్ని నేను ఒప్పుకోను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అసలు పేరునే మార్చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు కేవలం పెట్టా పెట్టాలనేది— [illegible] ఇక్కడ మారింది ఏమీలేదు. దాని రూపంమాత్రం మార్చటంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అసలు మనం ఆధారపడేది [illegible]—

మిస్టర్ స్పీకర్ : No. No. Substance of the Bill మారలేదు. Nature of the Bill మారిస్తే, వారు తప్పకుండా withdraw [illegible]— ఆ విధంగా వారు మార్చలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : పేరే మారుస్తున్నారు

మిస్టర్ స్పీకర్ : పేరు మారితే ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒక బిల్లు మా [illegible] తీసుకువచ్చి, దానిపేరు మార్చేసి, మళ్ళీ ఆ బిల్లు ఒప్పుకోమంటే, అది ప్రజలకు తెలియచేయ వలసిన అవసరం ఉన్నదా ? లేదా ?

మిస్టర్ స్పీకర్ : ఉన్నది. కాని వారు 'ప్రభుత్వం' [illegible] కొత్తగా మార్చిందిలేదు.

Sri S. B. P. Pattabhirama Rao: I have nothing particular to say, Sir, except that the Statement of Objects and Reasons covers the contents of the Bill. They have not been changed at all. Yesterday, some hon. Members said that there was some difference of opinion on it. So I thought I might agree and I brought in these amendments. In any case, the Bill may be permitted, Sir.

మిస్టర్ స్పీకర్ : That is all right. ఇప్పుడు ముందు ఈ బిల్లుకు first reading అయిన తరువాత సవరణలు తీసుకుందాము.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్ - జనరల్) : ఇందులో ఇంకొక defect కూడ ఉన్నది. ఈ బిల్లుయొక్క form లో మంత్రిగారు ఏ ఏ amendments తీసుకొని వచ్చారో అవి ఒప్పుకున్నతరువాత (Interruption) - మరల మొదటి సెక్షనులో "and the provisions of the said Act as amended by this Section shall have effect accordingly".—ఈ wording ను మాత్రము మార్చలేదు.

మిస్టర్ స్పీకర్ : అది amend అయినది.

శ్రీ పి. నరసింగరావు : Separate Bill అయినప్పుడు amending Bill ఎట్లా అవుతుంది ?

Mr. Speaker: The amendment may be by a separate Bill.

శ్రీ పి. నరసింగరావు : అది దీనిని override చేస్తుందిగదా ?

మిస్టర్ స్పీకర్ : దానిని ఇంకొక బిల్లుద్వారా amend చేస్తున్నారు.

శ్రీ పి నరసింగరావు : ఆ సెక్షనును amend చేయడములేదు. ఈ బిల్లు pass కావడమువల్ల వెనుకటిచట్టం nullify అవుతుంది కాని, దానిని amend చేసినట్లు కాదు.

Sri S. B. P Pattabhirama Rao: We have asked that portion to be omitted, Sir. I am sorry the hon. Member is not able to notice that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, First Reading మీద మాట్లాడటానికి అవకాశములేదా? అసలు యీ బిల్లును గురించి యింతవరకు technical point మీదనే discussion జరిగింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : On a point of order, Sir. ఇప్పుడు యీ బిల్లుయొక్క merits ను తీసుకుంటే, ఇది technical గా stand అయినదా, లేదా అనే point ఉన్నది. మీరు stand అవుతుందని చెప్పారు గనుక దానికి మేము శిరసావహించి ఊరుకున్నాము. అటుతరువాత term extend చేస్తూ ఉన్న sections ఉన్నవి. దానిమీద మాట్లాడవచ్చునా, లేదా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అది consideration stage లో [illegible]. ఇప్పుడు వద్దు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : [illegible] అన్ని ఏవిధంగా pass చేస్తారో, ఏవిధంగా [illegible]. దీనికి చాలా amendments ఉన్నవి. [illegible] general discussion కు అవకాశమిస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : అలాగైతే, merits మీద మాట్లాడండి [illegible] ముందుగూర్చి మాట్లాడవద్దు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ బిల్లు [illegible] ప్రభుత్వము అవలంబించిన ఒక నూతన విధానము [illegible] ఉన్నది. Decentralisation అనే పద్ధతిలో ప్రభుత్వము యీ బిల్లును తీసుకొని వచ్చింది. సెలెక్టు కమిటీ రిపోర్టుమీద మా యొక్క dissenting note లో

"While the Government always advocates in words for the autonomy of the Universities and decentralisation, this Bill in practice proves to be the embodiment of de-democratisation and beauracratic centralisation"

అని వ్రాయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : అది ఏ బిల్లు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు వచ్చే బిల్లు.

మిస్టర్ స్పీకర్ : ఈ బిల్లు కాదే ! దీనికి వాయిదా వేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అదే చెప్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆ బిల్లు స్వాయిదా చేయకపోతే ఇది [illegible]. దాని యిప్పుడు ఆ బిల్లుయొక్క merits ను గురించి [illegible] discuss చేయవద్దు. ఇంకొక బిల్లు ఉన్నది. అది mode of election కు [illegible]. దానిని పెట్టితే పెట్టుతారు, లేకపోతే లేదు. అందాకా దీని వాయిదా వేయమని అంటున్నారు. అందాకా వాయిదా వేయడము న్యాయమేనా అనే point ఉన్నది. ఆ బిల్లు వచ్చినప్పుడు మీరు కొట్టివేయండి; దానికి [illegible] వద్దని అంటారు ? Centralisation, Decentralisation, Mode of election గురించి మాట్లాడవద్దు. మన ముందున్న ఈ బిల్లులోని విషయము గురించి

మాట్లాడండి. అప్పుడు యీ బిల్లును వాయిదా వేయడము న్యాయమవునో, కాదో, ఆ విషయమును గురించి మాట్లాడండి. వేరే విషయములు వద్దు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అసలు బిల్లుయొక్క merits ను గురించి మాట్లాడవద్దని మీరు అంటున్నారు,

మిస్టర్ స్పీకర్ : అవును. నిజమే. కూడదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ బిల్లులో యిచ్చిన Objects and Reasons లో యీ బిల్లుయొక్క ఉద్దేశము తెలియజేయబడినది గనుక, ఇది pass అవుతుందనే విశ్వాసము ఉన్నదిగనుక దీనిని తీసుకొనివచ్చామని మంత్రి గారు అంటున్నారు. ప్రభుత్వం యూనివర్శిటీయొక్క అటానమీ మీద ఎలా encroach అవుతున్నదో గౌ॥ సభ్యులకు, మీకు చూపించాలని నేను మనవి చేసుకుంటున్నాను. Act ప్రకారము ఆంధ్ర యూనివర్శిటీ వారు వైస్ ఛాన్సలర్ పదవి ఒక నెలరోజులకు అయిపోతుందనగా ముందుగా వారికి నోటీసు యివ్వవలసియున్నది ఆ పదవి 7 వ డిసెంబరు తేదీతో అయిపోతుం దనుకోండి. ఆ తేదీకి ఒక నెల ముందుగా యూనివర్సిటీవారు వైస్ ఛాన్స లరుకు నోటీసు యివ్వాలి అని ఉన్నది. కనుక వారికి ఆ విధముగా నోటీసు లివ్వడమా, లేదా అనే సమస్యమీద యూనివర్సిటీ వారు ప్రభుత్వాన్ని అడిగారు.

మిస్టర్ స్పీకర్ : ఆ విధముగ అడగడము వారిది పొరబాటే. అడిగి నప్పుడు ఏదో జవాబు యివ్వాలిగదా !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : యూనివర్సిటీవారు అడిగిన దానికి ప్రభుత్వం యిచ్చిన సమాధానము చదువుతున్నాను. ఇది సెనేటు మీటింగుకు సంబంధించి Registrar, Senate Members కు official గా పంపిన communi cation. అందులో ఉన్నది ఏమిటంటే :

"I am to inform you that the term of office of the present Vice-Chancellor will, by efflux of time, expire on the forenoon of 8-12-1958 and an election has to be held in accordance with section 12 (1) of the Andhra University Act and the statutes framed thereunder.

According to Section I of the Appendix to Chapter IV, University Code vol. I, containing statutes relating to the conduct of the election of Vice-Chancellor, a notice has to be forwarded to every Member of the Senate intimating the date of election



of the Vice-Chancellor at least thirty five clear days in advance of election.

But in view of the impending legislation seeking to amend the Andhra University Act, which proposes among others, certain modifications in regard to the method of appointment of Vice-Chancellor and in view of the uncertainty of the date when these amendments if passed, would come into effect, the Government of Andhra Pradesh were requested to state whether the University might as usual take steps for the election of Vice-Chancellor in accordance with the existing provisions of the Act. In reply the Government have stated as follows:

'I am to enclose for your information a copy of the Bill to be introduced in the ensuing Sesslon of the State Legislature commencing from 24th November 1958, which seeks to extend the term of office of the Vice-Chancellor, Andhra University, for a period of four months from 8-12-1958. In view of this, it is not necessary to take action under the Statutes for the election of a Vice-Chancellor'.

Accordingly, I am by direction to inform you that, in view of the proposal of the Government to introduce a Bill for the purpose, no steps need be taken for election of the Uice-Chancellor and the usual notice calling for nominations for the election of Vice-Chancellor at the meeting of the Senate to be held on 5-12-1958 is not therefore being issued."

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వంవారి advice ను మీరు follow కావలసిన బాధ్యత మీమీద ఉన్నదా ? లేదా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : లేదు. వారి advice మేము follow కానక్కరలేదు.

మిస్టర్ స్పీకర్ : మిమ్ములను ఎవరు వద్దని అన్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అదే మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది మీలో మీరు చూచుకోవలసిన విషయము,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రభుత్వం వారికి ఉన్న democratic sentiments ను ప్రతి నిమిషము శంకించే పరిస్థితిలో వారు ఉన్నారు. ప్రతి

పర్యాయము కూడ ప్రభుత్వం యూనివర్శిటీ Executive మీద కూర్చుంటున్నది. ఈ మధ్య "Hindu" పత్రికవారు ఒక special supplement వేశారు. అందులో ఒకరు తనయొక్క వ్యక్తిగత అభిప్రాయమును ప్రకటించారు. అందులో ప్రభుత్వంవారి Policy ని గురించి వ్రాయబడింది

"Under the Constitution of India the balance of powers is very well preserved between the Legislature, the Executive and the Judiciary. In actual practice, however, in the eighth year of the Republic it should be clear to any student of constitutional law or public affairs that the Executive has become predominant, and the Legislature and the Judiciary are not given the importance which is necessary........

Mr. Speaker: That is not the point. The question is whether the Government has encroached upon the rights of the University. The University asked the the Government what the position was and the Government said : 'Such and such is the position. Therefore, you need not have the election.' Have they not got the right to say so? Is it the encroachment upon the rights of the University? Why should the University ; sk them then?

అది నామీద కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మీ మీద బైండింగు కానప్పుడు మేము చెప్పేది చెప్పటానికి మాత్రము మీకు అభ్యంతరము ఏమి ఉంటుంది ?

మిస్టర్ స్పీకర్ : అది అంతా ఎందుకు ?

The University asked the Government what the position was and the Government said : 'Such and such is the position, therefore, you need not have the election.' Have they not got the right to say so? Is it the encroachment upon the rights of the university? Why should the University ask the Government then? Whether the Government has encroached upon the rights of the University?
అనేది మన ముందున్న ప్రశ్న.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : గోపాలకృష్ణయ్యగారు చెప్పే దానికి యీ బిల్లుకు సంబంధము లేదు. వారు ఏదో Executive అని, యింకా

ఏదేదో మాట్లాడుతున్నారు. ఉపన్యాసాలకు కొంత time limit పెట్టితే బాగా వుంటుందనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Existing Act ను అనుసరించే మాట్లాడుతున్నాను. మూడు సంవత్సరముల పదవీకాల పరిమితి ఐపోయిన వెంటనే మరల Election పెట్టాలి అని ఉన్నది.

మిస్టర్ స్పీకర్: ఉన్న Executive యొక్క position ఏమిటి? Existing Act కు సవరణ పెట్టారు. ఈ రెండు కూడ వారికి తెలియపరిచారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అప్పటికి ఉన్న Act లోని provision ను violate చేయమని ప్రభుత్వం సలహా చెప్పినట్లుగా ఉన్నది.

మిస్టర్ స్పీకర్: Violate చేయమనికాదు. 'మేము బిల్లు పెట్టబోతున్నాము గనుక అది మీరు చూచుకోండి' అన్నారు. అయితే ఆ విధంగా ఏమైనా చెప్పడం కూడ violation క్రిందకు వస్తుందా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: పై paragraph లో violation ఏమి లేదు రెండవ paragraph లోని sentences లో చూస్తే అది violation క్రిందకు వస్తుంది. అందులో "In view of this, it is not necessary to take action under the statute" అని అన్నారు.

మిస్టర్ స్పీకర్: Statute ప్రకారం తీసుకోవద్దు అని ఎక్కడా చెప్పలేదు? వాళ్ళు అడిగినప్పుడు advice యిస్తే తప్పేమున్నది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వాళ్ళు అడగడం తప్పు. వీళ్ళు చెప్పడం కూడ తప్పే.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: తప్పేమీ లేదండి. Assembly లో గౌరవ సభ్యులయొక్క నిర్ణయానికి బాధ్యులైవుండమని చెప్పడం తప్పెలాగా? Specific గా reply లో వారి decision వచ్చేంతవరకు wait చేయండి అంత వరకు ఆగితే మంచిదని సలహా చెప్పాము. అది వారు పాటించినా పాటించక పోయినా అడిగినప్పుడు చెప్పడం మావిధి.

Mr. Speaker: So the Government has a duty to inform them.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: గవర్నమెంటుకు అట్టి duty ఏమిలేదు.

మిస్టర్ స్పీకర్: ఇంతేనా? ఇంకేమైనా point ఉంటే చెప్పండి.

*శ్రీ జి. లచ్చన్న : "మమ్మల్ని సలహా అడిగారు కాబట్టి మేము చెప్పాము. ఆ సలహా పాటించడం, పాటించకపోవడం అనే సమస్య రాదు. అదంతా University వారిదే. వారికి ఉన్నటువంటి హక్కులను వారు అమలు చేసుకోకపోతే ఆ తప్పు మాది ఎట్లా అవుతుంది ? వారిదే తప్పుకదా !" అనే భావం ఇప్పుడు మంత్రిగారు తెలవిచ్చినదానిలో ఉన్నదనుకుంటాను. ఒక సంస్థ వారు తమకు తెలిసో, తెలియకో ప్రభుత్వానికి అన్నిబాధ్యతలు ఉంటాయికదా అనే ఉద్దేశంతో అడిగినప్పుడు మనం యిచ్చే సలహా శాస్త్రీయమైనదా? కాదా? చట్టానికి అనుగుణంగా ఉన్నదా ? లేదా ? అనే విమర్శ ప్రభుత్వం చేయవలసి ఉంటుంది.

ఇప్పుడు అమలులో ఉన్న చట్టం ప్రకారం అక్కడ ఎన్నికలు జరగలేదు. ఆగిపోయాయి. అటువంటప్పుడు University పరిపాలన చేయడానికి, ఇప్పుడున్నవారికి అర్హత ఉన్నదా, లేదా అనే సమస్య కూడా ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : క్రొత్త Vice-Chancellor వచ్చేదాక ఏమిచేయాలనేది Act లోనే ఉంటుంది.

శ్రీ జి. లచ్చన్న : ఆ Act నే ఇప్పుడు మన శాసనసభ amend చేయడానికి పూనుకుంటున్నది.

మిస్టర్ స్పీకర్ : Election మటుకే మనం వాయిదా వేస్తున్నాం. డిశంబరు 7 వ తేదీ వరకు ఆయనకు time ఉన్నది. డిశంబరు 7 వ తేదీ లోపల యిది pass కాకపోతే, అప్పుడు ఆయనకు ఏమి అధికారం ఉన్నది ? ఆయనే continue అవుతారా ? లేదా ? అనే provision ఆ Act లో ఉంటుంది.

శ్రీ జి. లచ్చన్న : చట్టం ప్రకారం జరగవలసిన ఎన్నికలు జరగలేదు. జరిపించడానికి కూడ వ్యవధి లేదు. ఈ పరిస్థితికి బాధ్యత యూనివర్శిటీదా ? ప్రభుత్వానిదా ? మనకేదైనా సందేహము వచ్చినప్పుడు Advocate General గారిని పిలిపించి వారియొక్క అభిప్రాయం కనుక్కోవడం మనకు ఆచారంగా ఉన్నది కనుక ఈ విషయంలో కూడ ఒకమారు వారిని పిలిపించి వారి అభిప్రాయం కనుక్కోవడం మంచిదేమోనని నా మనవి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : పెద్ద సందేహం ఉంటేగాని Advocate General అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ : నాకేమి సందేహంలేదు. The Government has given correct opinion. Election కాకపోతే ఏమిచేయాలి అన్నది అందులోనే

ఉంటుంది. కొత్త Vice-Chancellor వచ్చేదాకా continue అవుతారేమో?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: Specific గా చెప్పి బిల్లు తీసుకువచ్చాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఆమెండ్మెంటు ప్రకారం ఉండి, తప్పు చెప్పితే, మీ చేయాలో మొత్తం Act లోనే లేదు.

మిస్టర్ స్పీకర్: అదంతా అక్కరలేదు. It is not relevant. Now Mr. Venkateswarlu will speak.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వెంకటేశ్వర్లుగారు మాట్లాడిన తరువాత మాట్లాడమంటారా నన్ను?

మిస్టర్ స్పీకర్: Point యేమీలేకుండా చెప్పినదానినే పదే పదే చెప్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: గవర్న మెంటు ఇన్ఫెక్టివ్ గా చెప్పింది main point. అంతకన్న యింకేమి ఉన్నది?

మిస్టర్ స్పీకర్: అదంతా అయిపోయింది. I have given a ruling that there is nothing wrong.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Argument కు రాని మీరు ruling యిస్తే ఎలా?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: ఇట్లా అయితే ఎప్పటికీ లేదు. Time limit చేసి వారు చెప్పదలచిన 4 మాటలు చెప్పుకొనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అప్పనీ, కాదో తమరు చెప్పాలి గాని మధ్యలో వారు interfere అయి నన్ను question చేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్: ఆ విధంగా మీరనడం చాల తప్పు. సలహా చెప్పే అధికారం మీకు ఉన్నది. వారికి ఉన్నది. I am going to give you five minutes more

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Explain చేయడానికి గాని అవకాశం యివ్వకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్: Point ఏమిలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: త్వరగా close చేయుంచండి అని వారు అన్నారు,

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: అపార్థం చేసుకున్నారు. ఇంత time అని నిర్ణయంచేసి మాట్లాడమని చెప్పాను.

Mr. Speaker: They have represented to the Speaker. It is for the Speaker to decide how much time should be given. So I would ask you to finish within five minutes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఒకవేళ ఆ బిల్లు వచ్చినప్పటికీ కూడ వీరు మళ్ళీ elect అయినందువల్ల యిబ్బంది ఏమిరాదు. అది సరిగ్గా అమలులోకి వచ్చేటప్పటికి 5 నెలలో 6 నెలలో పడుతుంది. పాత బిల్లు nullify అయి కొత్త బిల్లు వస్తుంది. అప్పుడు కొత్త బిల్లు ప్రకారం అన్ని విషయాలు అమలు జరుగుతాయి. అంతవరకు పాత చట్టమే అమలుజరుగుతూ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్: అందుకనే April వరకు పెట్టారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: దానిని గురించి తరువాత amendments వచ్చినప్పుడు మాట్లాడుతాను. అసలు Elections ఎప్పుడు జరుగుతాయో ఎవరికీ తెలియదు. వెంటనే జరగవచ్చు. 4 రోజులలో జరగవచ్చు. లేకపోతే కొన్ని పరిస్థితులలో ఆగిపోవచ్చు కూడ. క్రిందటి తడవ Vice-Chancellor ఎన్నిక ఎప్పుడు జరిగింది? దేశం మొత్తం ముసురులో ఉన్నప్పుడు రైళ్ళు, బళ్ళు ఆగిపోయినప్పుడు జరిగింది. అట్లాంటి పరిస్థితి ఎప్పుడూ రావాలని కోరమనుకోండి. కాని వస్తున్నాయి. రోజు పత్రికలలో వింటున్నాం. కనుక ఈ పరిస్థితిలో Elections పెట్టినందువల్ల వచ్చే నష్టం ఏమి లేదు. కాని Elections జరపవద్దని చెప్పారు. Elections జరగకపోతే ఈ బిల్లు pass కాకపోతే Vice-Chancellor లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడున్నటువంటి Act ప్రకారం ఇంకొకరిని నియమించడానికి provision లేదు. అందుచేత Vaccum వచ్చేస్తుంది. అటువంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువస్తోంది. Executive గా తాము ఏ University లలో అయితే interfere కావడానికి నిర్ణయించుకున్నారో దానికి ప్రాతిపదికగా యిది ప్రారంభించారని, ఈ పద్ధతి మంచిదికాదని చెపుతూ ఈ బిల్లును నేను oppose చేస్తున్నాను.

* శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టవలసినటువంటి అవసరం లేదని నా మనవి. University వారు మా rights మీద మేము నిలబడతాము అని అనేటట్లయితే వారిని Elections జరుపుకోకుండా ఆపుచేసే స్థితిలో కూడ ఈ బిల్లు లేదని మాకు తెలుసు. వారు ఎలక్షన్సు జరుపుకోకుండా చేయడానికి అవకాశం కల్పిస్తూ - ఈ బిల్లు తీసుకురావడం

జరిగింది. ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతకూ Registrar గారి దగ్గరనుంచి Senate Member లకు వచ్చిన జాబులో [illegible] గోపాలకృష్ణయ్యగారు చదివి వినిపించారు. అందులో [illegible] ఉన్నది. దానిని మీ దృష్టికి తీసుకు వచ్చి [illegible] clarify [illegible] ఉద్దేశ్యంతో నేను చదువుతున్నాను.

The Government of Andhra Pradesh are requested to state whether the University might as usual take steps for the election of the Vice-Chancellor in accordance with the existing provisions of the Act.

ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుగారు ప్రభుత్వాన్ని దేనిని గురించి అడిగారు? అప్పుడున్న అక్టుయొక్క ప్రొవిజనులననుసరించి వైస్-చాన్సలర్ ఎన్నిక జరుపుకోడానికి ఏమైనా అభ్యంతరం ఉన్నదా అని అడిగారు. అంటే, లీగల్ ఒపీనియన్ కావాలని కోరినారు. వారు కోరిన లీగల్ అడ్వైజ్ ఏమిటి? ఒక ప్రక్కన బిల్లు చేయబోతుంటే ఇప్పుడు అమలులోవున్న అక్టు ప్రకారం ఎన్నిక జరుపుకొనవచ్చునా, లేదా అని వారు లీగల్ ఎక్స్పర్ట్సు కాకపోవడంవల్ల ప్రభుత్వాన్ని అడిగారు. ఇప్పుడున్న అక్టు అంటే ఏమిటి? ఆంధ్ర యూనివర్శిటీ అక్టు, 1926. ఆ అక్టు ప్రకారం మేము వైస్-చాన్సలర్ ఎన్నిక జరుపుకో డానికి వీలు ఉన్నదా, లేదా, సలహా ఇవ్వమని అడిగితే ఇవ్వవలసిన సలహా ఏమిటి? ఆ అక్టు ప్రకారం ఎన్నిక జరుపుకోడానికి వీలు ఉంది అనిగాని లేదు అనిగాని చెప్పవలసివుంటుంది. ప్రభుత్వానికి కూడ అనుమానం ఉన్నట్లయితే ఎడ్వకేట్-జనరల్‌ను అడిగి చెప్పవచ్చు. అంతేకాని, మేము ఏదో ఏక్టు తయారు చేయబోతున్నాము కనుక, ఎన్నిక జరుపుకోకుండా వాయిదా వేయడం మంచిది అనుకుంటున్నాము అని చెప్పడం ఏమి బాగుంది, అది ఏమి సలహా అవుతుంది? ఇందాకటినుంచి మీరు చెప్తున్న ఎక్జిక్యూటివ్ ఇంటెన్షన్స్‌లోకి నేను పోవడంలేదు. ఆ యూనివర్సిటీకి మన ప్రభుత్వంపైన గౌరవం, భక్తి, అవసరం ఉండడంవల్లనో, ప్రభుత్వం ఏమంటుందో అనే భయంవల్లనో - ఏకారణంవల్లనో — ఇప్పుడున్న అక్టుయొక్క ప్రొవిజన్స్ ప్రకారం మేము ఎన్నిక జరుపుకోడానికి వీలు ఉన్నదా, లేదా అని ప్రభుత్వాన్ని అడిగింది.

మిస్టర్ స్పీకర్: అందువల్లనా, లేకపోతే ఇప్పుడు డబ్బు ఖర్చుచేసి ఎన్నిక జరిపితే రేపు కొత్త అక్టు ప్రకారం మళ్లా జరుపవలసివస్తే అనవసరంగా డబ్బు దండుగ అవుతుందనా?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మీరు అట్లా వాదిస్తే ఇంక మేము మాట్లాడగలమా? కోర్టులో అయితే జడ్జీలు వాదిస్తారేమో, నాకు అనుభవం లేదు. కాని, ఇక్కడ మీరు అధ్యక్షులు.

Mr. Speaker: Judges will ask the lawyers to clarify.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఇక్కడ మీ పొజిషన్ వేరు .... యూనివర్శిటీవారు ఎంత చక్కగా వ్రాశారో చూడండి. మంత్రిగారు అది జాగ్రత్తగా చదివి ఉన్నట్లయితే, లేక డిపార్టుమెంటువారు సరిగా follow అయి, తమ కర్తవ్యాన్ని నిర్వర్తించితే ఇప్పుడు ఇచ్చినటువంటి సలహా ఇచ్చివుండడం ఎన్నటికీ జరిగివుండేది కాదని నేను గట్టిగా చెబుతున్నాను. పైగా, మనం ఇలాంటి బిల్లును ఇక్కడ చర్చ చేయవలసిన అవసరం అంతకంటే ఉండేదికాదు. వారు ఒకటి అడిగితే ప్రభుత్వమువారు మరొక సలహా చెప్పి యీ బిల్లు తెచ్చిపెట్టారు. అక్టుయొక్క ఎక్జిస్టింగ్ ప్రొవిజన్స్‌ను గురించి వారు అడిగితే 24-11-1958 వ తేదీన ప్రారంభం కాబోయే సమావేశంలో ప్రతిపాదించబోయే బిల్లుయొక్క కాపీ ఒకటి పంపినారు ఆ బిల్లు నిన్న మనం టైటిల్ నుంచి చివరిదాకా సవరణలు చేసినటువంటిది. ఆంధ్ర యూనివర్శిటీ ఆక్టుయొక్క ఎక్జిస్టింగ్ ప్రొవిజన్స్‌ను గురించి వారు అడగడమేమిటి? ప్రవేశపెట్టబోయే బిల్లుయొక్క కాపీ మీరు పంపడమేమిటి? ప్రభుత్వానికి యీనాడు మెజారిటీ వుంది, ఎల్లాగూ బిల్లు పాస్ అవుతుందనుకోండి. మావల్ల అది పాస్ కాకుండా పోతుందని మేము ఎప్పుడూ అనుకోవడం లేదు. ఎక్జిస్టింగ్ బిల్ ఏమి చెప్పుతున్నది? వైస్ ఛాన్సలర్ యొక్క పదవీకాలాన్ని ఎక్‌స్టెండ్ చేసినంతమాత్రాన ఏమి అవుతుంది? పూర్వం 8 సంవత్సరములనుంచీ ఎన్నిక పద్ధతిలోనే ఉంటున్నది. ఇంకొక 8 లేక 4 నెలలు పొడిగించినా లేక 12 నెలలవరకూ పొడిగించినా వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకునే హక్కును సెనేటుకు లేకుండా ఎట్లా చేయగలరు? ఆ హక్కును తొలగించడానికి ఎవరికీ సరైన అధికారములేదు. ఇప్పుడు ప్రభుత్వం అవలంబించిన డైరెక్టివ్ ఏమాత్రంకూడా సమంజసంగాలేదు. వారు లీగల్ అడ్వైజ్ కావాలని మీవంటివారిని అడిగితే ఇంకా చాలా బాగుండేది. వారు ప్రభుత్వాన్ని అడగడము, అధికారం, వీలు ఉన్నదో, లేదో చెప్పకుండా ఏదో బిల్లును సవరించబోతున్నామని వీరు చెప్పడం జరిగింది. ఎన్నికలు జరుపుకోడానికి వీలులేదు అని ఒక్క వాక్యం వ్రాసినట్లయితే చాలా బాగుండేది, అంతా సంతోషించేవారము. అది ప్రభుత్వముయొక్క ప్రతిష్ఠకు చిహ్నంగా శాశ్వతంగా ఇమిడివుండేది. అట్లా అయినా చేయకుండా కాలాన్ని పొడిగించ

డంవల్ల ఇన్‌డైరెక్టుగా సెనేటును ఇన్సల్టు చేసినట్లు అవుతుందో కాదనే అనుమానం మాకు లోపల ఉన్నది. ఇక, మన ఆంధ్ర యూనివర్సిటీ అక్టును సవరించే సందర్భంలో మేము ఎంత మంచివాదనలు చెప్పినా, ప్రపంచంలో బాగా నడుస్తున్న యూనివర్సిటీల అనుభవాలన్నీ తెచ్చి మంత్రిగారి ముందు పెట్టినా ఇప్పుడు వారి దృష్టి మారదు. వారి దృష్టి మారకపోతే, ఈనాడు పార్టీసిస్టమ్‌లోవున్న సభ్యుల దృష్టికూడా మారదు. వారిని నేను నిందించను, నన్ను వారు ఏమైనా అనికూడ ప్రయోజనంలేదు. ఇవాళ మనం యూనివర్సిటీ అక్టును కూడా సవరించి ఎలక్షనులు లేకుండాచేసి గవర్నరు నామినేషనుకు అవకాశం కల్పించాము. ఆ ప్రొవిజన్ తక్షణమే అమలు చేయవలసిన అవసం ఏమివచ్చింది? ఆంధ్ర యూనివర్సిటీలో వుండే పరిస్థితులు తల్లక్రిందులై పోయినాయా? వైస్ ఛాన్సలర్ ఎన్నిక జరిపితే ఒకళ్ళ జుట్టు మరొకళ్లు పట్టుకొని దెబ్బలాడి విద్యావిధానం అంతా చిందరవందర అయి పోయే ప్రమాదం ఉన్నదని మంత్రిగారు భయపడుతున్నారా? మంత్రిగారికి ఆ భయం ఉంటే యీ బిల్లుయొక్క ఎయిమ్స్ అండ్ ఆబ్జక్ట్సులో చెప్పి ఉండవలసినది. ఆ కారణం వల్లనే మంత్రిగారు యీ నిర్ణయానికి వచ్చినట్లు తెలియజేస్తే యీనాడు ఏవిధమయిన ఉపన్యాసాలు, చర్చలు లేకుండా మేము యీ బిల్లును సమర్థించి వుండేవారము, అదేమికూడ లేదు. ఎట్లాగూ ఎమెండ్ చేయబోతున్నాము కనుక, మాకు మెజారిటీ ఉన్నది కనుక, మా అభిప్రాయం కనీసం యీ శాసనసభలోనయినా ఆమోదిస్తారు కనుక — యీ బిల్లును ఆమోదించాలనేరీతిగా చెబుతున్నారు. నేను దీనికి ఒకే ఒక వాదం చెబుతున్నాను. అక్టు ఎట్లాగూ పాస్‌చేస్తున్నారు. రేపు, తక్షణమే దానిని అమలు చేయవలసిన అవసరం ఏమివచ్చింది? ఈ నాడు ఆంధ్ర యూనివర్సిటీలో చక్కటి సాంప్రదాయాలు ఉన్నవి. ఆంధ్ర యూనివర్సిటీ అదృష్టంవల్ల మంచి పేరెన్నిక గన్నవారు వైస్-ఛాన్సలర్స్‌గా ఉంటూ వచ్చారు. ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, పైనుంచి రాజకీయ పార్టీల ఒత్తిడి వచ్చినప్పటికికూడా లొంగకుండా నిలబడి సరైన వైస్-ఛాన్సలర్స్‌ను ఎన్నుకుంటూ వచ్చినదని గడచిన చరిత్ర ఋజువు చేస్తున్నది, యీనాడు, యీ మంత్రివర్గం వచ్చి ఎన్నికలు జరుపవద్దు అని శాఖలు ఇన్‌డైరెక్టుగా పంపించవలసిన అవసరం ఏమివచ్చిందని ప్రశ్నిస్తున్నాను. మూడు సంవత్సరములపాటు ఎన్నిక అయితే వచ్చిన నష్టం ఏమిటి? సెనేటును మంత్రివర్గం గౌరవించినట్టయితే, కనీసం నామినేటుచేసే అధికారం పొందబోతున్న గవర్నరుగారు గౌరవించివానరే యీ నిర్ణయానికి వచ్చివుండరు. అసలు, ఇప్పుడున్న పద్ధతిని మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది? దాని

వలన కలిగే నష్టం ఏమిటి ? యూనివర్శిటీ పరిస్థితులన్నీ తల్లక్రిందులై పోయాయా? సెనేటుకు సరైన వైస్-ఛాన్సలర్ ను ఎన్నుకోవడం చేతకాకపోయిందా ? అట్లా ఋజువైననాడు అధికారం మనచేతిలో ఉన్నదికదా. వెంటనే ఆక్టును రద్దుచేయవచ్చు. మూడు అక్షరాలతో బిల్లు తెచ్చి, ఆ ఎన్నికను ఇన్ వేలిడ్ చేసి, క్రొత్త ఆక్టును తక్షణమే చేయడానికి మన చేతిలో హక్కులు ఉన్నాయికదా ? ఇప్పుడు యీ బిల్లును తెచ్చి, పదవీకాలాన్ని పొడిగించవలసిన అవసరం ఏమి వచ్చింది ? ఈబిల్లు రావడానికి అనుకూలమైన పరిస్థితులు ఏమీకూడా లేవు. ఆంధ్ర యూనివర్శిటీలోవున్న విద్యావేత్తలంతా అయిదారుగురుతప్ప— ఇప్పుడు ప్రవేశపెట్టబోతున్న విధానాన్ని గురించి అలజడి చెందుతూ, 'మా వైస్ ఛాన్సలర్ ను గవర్నరు నామినేట్ చేయవలసిన గతి మాకు ఇంకా పట్ట లేదు' అని ఎలుగెత్తి చాటుతున్నారు, మొత్తుకుంటున్నారు. మంత్రిగారిచెవులకు వినబడకపోతే వినబడక పోవచ్చుగాక, ఏ ఒక్క విద్యావేత్త అయినాసరే, యీ విధానాన్ని బలపరచడానికి సిద్ధంగా ఉన్నాడా ? బలపరుస్తున్నారని మంత్రిగారు అథారిటేటివ్ గా చెప్పగలరా ? మేము ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకొంటాము, మూడు సంవత్సరాలైనా మా యూనివర్శిటీ వ్యవహారా లను మమ్ములను జరుపుకోనివ్వండి, మీ జోక్యం మాకు అక్కరలేదు అని సెనేటుఅంటుంటే, కాదుకూడదని శ్రీ పట్టాభిరామారావుగారు ఎందుకు పట్టుబడుతున్నారో నాకు బోధపడటంలేదు. పట్టుపట్టవలసిన అవసరం ఏమి వచ్చింది ? ఈ బిల్లుకు ఏమాత్రం అవసరం కూడా యీనాడు లేదని నేను చెబుతున్నాను. ఆంధ్ర యూనివర్శిటీలోవుండే పరిస్థితులు యీ బిల్లుకు అవ కాశం కలిగించడంలేదు. ఎన్నికలు జరిపితే దెబ్బలాడుకొనే పరిస్థితిలో వారు లేరు. ఏకగ్రీవంగా, అన్యోన్యంగా యూనివర్శిటీ వ్యవహారాలు నడుస్తున్నాయి. ప్రభుత్వం అందులో వేలు పెట్టకుండా, ఏమీ జోక్యం కలిగించుకోకుండావుంటే ఆ యూనివర్శిటీ ఇంకా గొప్పగా అభివృద్ధి చెందుతుంది యీనాడు ఆంధ్ర యూనివర్శిటీ పరిస్థితినిచూచి అందరూ గర్వించవలసి యున్నది. ఇట్టిస్థితిలో యీ బిల్లు అనవసరం. విభిన్నమైన పద్ధతులలో ఇతర అన్ని దేశాలలోని యూని వర్శిటీలు అభివృద్ధి చెందడం మనం చూస్తున్నాము. యీ విషయాలన్నింటినీ ఖాతరు చేయకుండా యీ విధమైన బిల్లు చేయడం చాలా దురదృష్టకరమైన సంగతి. లీగల్ గా యీ విధానం సమర్థనీయం అయినప్పటికినీ పరిస్థితులు ఏమీ ప్రోత్సహించుటలేదు. మొన్నటి ఆంధ్రయూనివర్శిటీ ఎన్నికలు దాదాపు ఏక గ్రీవంగా జరిగినాయి. అటువంటప్పుడు ప్రభుత్వం జోక్యం ఎందుకు ? ఆ ప్రకారం 3 సంవత్సరములు జరుపుకుంటే తల్లక్రిందులయ్యేది యేమిటి ? అట్లా జరిపించుకోకపోవడంవల్ల వచ్చే నష్టాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు

రేపు ఏప్రిల్ వరకూ వాయిదా వేస్తున్నారు. ఈ నాలుగైదు నెలలకాలము చాలా ముఖ్యమైన సమయము. యూనివర్సిటీ అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి తీసుకొనే చర్యల గురించి నిర్ణయాలు తీసుకొని కృషిచేసేందుకు ఇది ముఖ్యమైన సమయం. ఈ సమయంలో పట్టాభిరామారావుగారి పదవి ఏవిధంగా వుంటుందో, లేక గవర్నరుగారి చిత్తం ఎటు ప్రవహిస్తుందో విశ్వవిద్యాలయం వారు ఊహించుకోలేని పరిస్థితిలో ఉంటారు. వైస్ ఛాన్సలర్ ఎవరు అవుతారనేది పెండింగులో వుంటుంది. బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్న యూనివర్శిటీలో ఇటువంటి అస్పష్ట పరిస్థితులను ఎందుకు కలిగించాలి? అభివృద్ధి కాకుండా సైంధవుడువలె ఎందుకు అడ్డం పడతారు?

అందువలన యీ రోజు మన ఎదుట వున్న యీ బిల్లు యొక్క అవసరం ఏమీ లేదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ తడవకు సిండికేటును ఎన్నుకో నివ్వండి, చూద్దాం. వారి rights తో ఏమీ interfere కావద్దు.

మీ ద్వారా సభ్యులందరినీ నేను కోరేది వెంటనే ఎలక్షన్సు జరపాలని. మీరు ప్రోత్సహించండి. ఈ బిల్లులో యింతవరకూ ఏ అమెండుమెంటు తీసుకు రాలేదు. ఒకవేళ యిప్పుడేదైనా ప్రవేశపెడతారేమో తెలియదు ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం యిచ్చిన తాఖీదును ఖాతరు చేయవలసిన అవసరంలేదు ఈ బిల్లు నిరుపయోగమైనదని మరొకసారి తమ దృష్టికి తీసుకువస్తూ, దీనిని ఉపసంహరించుకోవలసిందిగా మంత్రివర్గాన్ని తిరిగి కోరుతున్నాను.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యొక్క కాలపరిమితి యింకొంచెం పొడిగించడమా, మానడమా అనే బిల్లు మన ఎదుట ఉన్నది. అయితే, ప్రభుత్వానికీ, యూనివర్శిటీకి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలోని విషయాలు మన ఎదుట లేవు. అందువలన దానిని గురించి యిప్పుడు మనం చర్చించవలసిన అవసరంలేదు. అయితే రాబోయే బిల్లు ఏ విధంగా ఉంటుందో, అది pass అవుతుందో, లేదో యిప్పుడు మనం చెప్ప లేము. ఈ సందర్భంలో నా అభిప్రాయాన్ని కూడా తెలుపుతాను. రేపు వైస్-ఛాన్సలర్ గారి ఎన్నిక జరుపుకొనడానికి కాలము లేదు. ఏడవ తేదీతో వారి కాలపరిమితి అయిపోతుంది. కనీసం 85 రోజులు వ్యవధి యిచ్చి గాని వేరే ఎన్నికలు పెట్టుకొనడం సాధ్యంకాదు. ఇటువంటి పరిస్థితిలో యిప్పుడు యీ బిల్లు ప్యాసు కాకపోతే ఎలక్షను ఎట్లా జరుగుతుంది? ఈ బిల్లును శాసనసభ ఆమోదించకపోతే వైస్-ఛాన్సలర్ ఎన్నిక జరగవలసివస్తుంది. మనము సెలెక్టు కమిటీకి పంపిన సమగ్రమైన బిల్లులదృష్ట్యా ఈ బిల్లును ఆమోదించడానికి ఎవరికీ ఏ విధమైన ఆక్షేపణ ఉండకూడదని నా మనవి.

* శ్రీ బి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ప్రభుత్వం 1925 వ సంవత్సరంలో ఒక చట్టంచేశారు. దానిని తిరిగి మార్చేవరకూ ఆ చట్టమే అమల్లో ఉంటుంది. ఈలోగా ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు చేయదలిస్తే, ఆ చట్టానికి లోబడి మాత్రమే చేయవలసి ఉంటుంది. చట్టంచేసిన విధంగానే, దానిని మార్చే అధికారంకూడ ప్రభుత్వానికి ఉంది. అయితే దానిని మార్చేవరకూ, మార్చినట్లుగా భావించడానికి ఎంతమాత్రమూ వీలులేదు. ఎప్పుడో మార్చుతాము గనుక యిప్పటినుండి ఆ యా మార్పులప్రకారం ఆర్డర్లు జారీచేస్తామనడం చట్టాన్ని ధిక్కరించడమే అవుతుంది.

ప్రభుత్వం యిప్పుడు చేసిన పనిమాత్రం ఆ విధంగానే ఉన్నది. 1925 లో చట్టంచేశారు. దానిప్రకారం 3 సంవత్సరాలు కాలపరిమితి అని నిర్ణయించారు. ఎలాగూ మార్చబోతున్నాం కాబట్టి, జరగబోయే మార్పులను దృష్టిలో పెట్టుకొని యివాళే ఎన్నికలు ఆపుజేయాలని ఆర్డరు వేశారు. ఇది చేయకూడని పని అని మనవిజేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక ఉదాహరణను పేర్కొంటాను. పార్లమెంటుకు 'హిందూధర్మశాస్త్రా'న్ని పూర్తిగా క్రోడీకరించడానికి అధికారము ఉంది. ఆ విధంగా మేము ఎప్పుడో క్రోడీకరింపబోతాం కాబట్టి వితంతువులు సహగమనం చేయడానికి యిప్పుడే చితిపేర్చండి, అన్నదానిలో ఎంత అర్థముంటుందో మీరు గ్రహించవచ్చు.

విద్యామంత్రిగారు యిక్కడనే ఉన్నారు. పాకిస్తాన్‌లో ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నట్లే, విద్యామంత్రివార్లుకూడా రేపు ఏ జనరల్ అయూబ్ ఖాన్ క్రిందనో మారిపోవచ్చు. ఎవరిలో ఎటువంటి పరిణామం వస్తుందో ఎవరు చెప్పగలరు? 'రేపు నేను అయూబ్ ఖాన్ లాంటివాడిని కాబోతున్నాను గనుక ప్రస్తుతం అధికారంలోఉన్న తమరిని కుర్చీ ఖాళీచేయండి' అంటే ఏ విధంగా ఉంటుందో తమరు ఆలోచించవచ్చు. 'ఇవాళ ఈ బిల్లును యిక్కడ ప్రవేశపెడుతున్నాము గనుక ప్రస్తుతం ఎన్నికలు ఆపుజేయండి' అని ఆర్డరు యివ్వడం ఏవిధంగా సమంజసమవుతుందో ఆలోచించవలసియున్నది. మనకు ఫలితము ముఖ్యమా? పనిముఖ్యమా? అని ప్రశ్నిస్తున్నాను.

ఈ సందర్భంలో యిదివరకు మంత్రిగారు వేసిన ప్రశ్న ఒకటి ఉన్నది. "ఆర్డరు యిక్కడ యిచ్చాము, సెనేట్ వారుమాత్రం ఎందుకు అంగీకరించాలి?" అని. ఎంతవరకు అంగీకరించవచ్చో, ఎంతవరకు అంగీకరించకూడదో సెనేట్‌లో వున్న మెంబర్సు ఆలోచిస్తారు. అసలు ఆ విధంగా ఆర్డరు ఎందుకు యివ్వవలసి వచ్చింది అనేది శాసనసభ్యులు ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఫలితం

గురించి చూస్తారా? పని గురించి చూస్తారా. అనే విషయంపై ఒక ఉదాహరణ చెబుతాను. 'జీవహింస చేయరాదు' అనే ధర్మాన్ని జీవిత వ్రతంగా స్వీకరించిన ఒక ఆసామి మాంసం తింటుండగా ఒక శిష్యుడు ప్రశ్నించాడు అందుకు ఆ ఆసామి 'నేను చంపలేదు, ఎవరో చంపినదానిని నేను తింటున్నాను' అన్నాట్ట. ఇతను తింటున్నాడు కాబట్టి అతను చంపుతున్నాడు, అతను చంపుతున్నాడు కాబట్టి యితను తింటున్నాడు — ఈ విధంగా జరుగుతున్నది. ఆ విధంగానే యిక్కడ ఆర్డరు యిస్తున్నారు కాబట్టే వారు దానిని అంగీకరిస్తున్నారు. వాళ్ళు అంగీకరిస్తున్నారు కాబట్టే యిక్కడ ఆర్డరు యివ్వడం జరుగుతున్నది. ఈ విధంగా ఒక దానికి మరొక దానికి సంబంధం ఉండితీరుతుంది. దానిని మరచిపోవడానికి వీల్లేదు. ఇటువంటి దుస్థితి కలుగుతున్నది. 'ప్రభుత్వం యిచ్చే ఆర్డరు తాలూకు ఫలితం ఏమిటి?' అనే దానితో మాకు నిమిత్తం లేదు. ఈ సందర్భంలో ప్రభుత్వం యిచ్చిన ఆర్డరు ఎంతమాత్రం సబబుగా లేదని మరొకసారి మనవిచేస్తున్నాను. యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ఎన్నిక రద్దు అయిపోయిందని ముందే ఊహించుకొని, ఆ వాతావరణంలో యీనాటినుండీ నివసించవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనినిబట్టి జబర్దస్తీగా ఎటువంటి పరిస్థితిలో మనం వున్నామో తెలుస్తున్నది. ఇష్టమున్నా, లేకపోయినా వారు యీ వాతావరణానికి తలఒగ్గి తీరవలసిందే! దానిని బట్టి యీనాడు మనముందు వైస్-ఛాన్సలర్ యొక్క కాలపరిమితి పొడిగించడమా, మానడమా అనే ప్రశ్న ఒక్కటే లేదు. అసలు కాలపరిమితి పొడిగించడమా? మానడమా? అనే ప్రశ్న ఎందుకు ఉత్పన్నమైంది? ఈ ప్రశ్నతో బాటు అతిప్రధానంగా వైస్-ఛాన్సలర్ యొక్క ఎన్నిక ఏ విధంగా జరగాలి? అనేది కూడా ముడిపడి వున్నది. అయితే అది మరుగున మాత్రమే ఉన్నది. యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌ను నియమించే అధికారం అసలు ఎవరికిచ్చారు? పూర్వం వున్న ఆక్టు ప్రకారం సెనేటుకు మాత్రమే ఆ అధికారం ఉంది. వారిని అధికారంలో వుంచడంకాని, తీసివేయడంకాని సెనేటు చేతుల్లోనే ఉంది. అది ప్రభుత్వంగాని, శాసనసభగాని చేసే పని కాదు.

వారి గడువు అయిపోవస్తున్నది. ఇప్పటి వైస్-ఛాన్సలర్ పదవీ కాలాన్ని యిప్పుడు శాసనసభ పొడిగించినట్లయితే వైస్-ఛాన్సలర్‌ను నియమించేది సెనేటు కాదు, శాసనసభే అని అనవలసివస్తుంది. ఇకపైన అతను సెనేటు ఎన్నికచేసిన మనిషి కాదు. సెనేటుకు మూడు పేర్లు ఎన్నుకోవడానికే అధికారం ఉంది. శాసనసభే ఒక వ్యక్తిని నియమించి అధికారంలో నిలబెట్టడం ఎంతమాత్రమూ సహించరాని కార్యమని మనవిచేస్తున్నాను.

శాసనసభ అతను ఏ విధంగా ఎన్నుకోబడాలి, అందుకు ఏ విధానాన్ని అవలంబించాలి అనేది నిర్ణయించాలి. అంతేగాని, ఫలానా వ్యక్తి అధికారంలో వుండాలా, మానాలా ? అనే విషయం నిర్ణయించడానికి వీల్లేదు.

ఈ సందర్భంలో ప్రభుత్వం నేనడగబోయే ప్రశ్నకు సమాధానం చెప్ప వలసి ఉంది. ఈ బిల్లు అనివార్యము, ఇది ప్యాసు కాకతప్పదు, అనుకుంటే దీనిని క్రిందటి సమావేశంలోనే ఎందుకు ప్రవేశపెట్టలేదు ? పీకలవరకూ వచ్చిన తరువాత యిప్పుడు బిల్లును ప్రవేశపెడుతున్నారు సంతోషించవలసిన విషయ మేమంటే—కొద్ది ఆలస్యమైనా యీ డిపార్టుమెంటుకు యిప్పటికైనా మెలకువ కలిగింది. తక్కిన డిపార్టుమెంటులకు కూడా ఎప్పుడు మెలకువ వస్తుందో నాకు తెలియదు. ఈ విధంగా చేయడం అసలు ప్రభుత్వం యొక్క చట్టాన్ని ప్రభుత్వమే ధిక్కరించినట్లు అవుతుంది. శాసనసభ యొక్క ఆమోదాన్ని ప్రభుత్వం ముందరే ఊహించి, దానిని ఆధారం చేసుకొని ముందుకు పోతున్నారు. ఈ విపరీతపరిస్థితిని తమముందు వుంచుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం): అధ్యక్షా! మన శాసనసభ చర్చించి నిర్ణయం చేయబోయే బిల్లును దృష్టిలో పెట్టుకొని అసలు ఇప్పుడు దీనిని తీసుకొనిరావడం, ప్యాసుచేయడం అనేది ఏ విధంగా కూడా సమర్థనీయమైనది కాదు. ఇది చాలా చెడు సాంప్రదాయమౌతుందని మనవి చేస్తున్నాను. ఇట్లనేక సందర్భము లుదయించవచ్చు. అందుచేత ఇటువంటి చెడు సాంప్రదా యాన్ని ఇక్కడ మనం establish చేసికోవడం మంచిది కాదని మనవి చేస్తు న్నాను దీనికి కారణం ఏదో చెబుతున్నారు. వైస్-ఛాన్సలర్ కాలపరిమితి రేపు డిసెంబర్ 7 వ తేదీతో అయిపోతుంది. ఈ లోగా ఎన్నిక జరపడం సాధ్యం కాదుకదా ? మరి ఏమి చేయాలని అడగవచ్చు. ఇప్పుడు రామకృష్ణరాజు గారు ఈ విషయాన్నే ప్రస్తావించారనుకోండి. టైము అయిపోతున్నది కనుక అంతటితో వైస్-చాన్సలరే లేకుండా పోతాడు కాబట్టి ఈ బిల్లు అవసరమైందని వారు చెప్పారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: దానికోసమైనా పనికివస్తుందని చెప్పాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి: ఈ అవాంతరాన్ని తప్పించడానికి ఇది అవసరం అనండి. అట్లా చేయవచ్చు అనండి. అందుకు ఎవరికీ ఎట్టి అభ్యంతరం ఉండ కూడదనుకోండి. దానికోసం ఈ Statement of objects and reasons లో ఉన్నదానిని మార్చినట్లయితే ఎవ్వరికీ ఎట్టి అభ్యంతరం ఉండదు. అట్లా చేయ

దానికి మంత్రిగారు అంగీకరిస్తారా? అట్లా చేయని యెడల [illegible] యథావిధముగా సమర్థించి, ఆమోదించడానికి [illegible] పుచ్చాలని మనవిచేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యస్. వి. పి. పట్టాభిరామారావు: అధ్యక్షా, నేను [illegible] ఇప్పుడు చెప్పిన సవరణలన్నీ తమ దృష్టికి తెస్తున్నాను. కొందరు గౌ. సభ్యులు చెప్పిన అభ్యంతరాలేవీ కూడా నాకు సమంజసంగా కనిపించలేదు. కారణం ఏమిటంటే, కొద్దినెలలకు పూర్వం ఉస్మానియా యూనివర్సిటీ చట్టములో time extention of senate and syndicate bodies కు ఏవిధంగా తెచ్చామో అదే అభిప్రాయంతో ఈ బిల్లునుకూడా ఈనాడు తెచ్చడమైనది. ఇప్పుడు సెనేట్, సిండికేట్సుకు time ఉంది కానీ; Vice-Chancellor's term మాత్రం డిసెంబర్ 7 వ తేదీతో అయిపోతుంది. ఇప్పుడు ప్రభుత్వం క్రొత్త వైస్-చాన్సలర్ ఎవ్వరినీ తీసుకొనివచ్చి అక్కడ impose చేయడంలేదు. ఇప్పటి Vice-Chancellor గారు three terms గా ఉన్నవారే గనుక వారిని ఇంకొక 4 నెలలు ఉంచవలసింది; తరువాత శాసనసభ ఏవిధంగా నిర్ణయం చేస్తుందో; (ఇదికూడ తమరు note చేయించండి; ఏవిధంగా Bill ను pass చేస్తుందో ఆవిధంగానే వైస్-చాన్సలర్ కును appoint చేయడానికి వీలుంటుంది. ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఇప్పటి Andhra University Act ప్రకారం మూడు సంవత్సరాలు మాత్రమే Vice-Chancellor యొక్క term ఈ 3 సంవత్సరాలలో అసెంబ్లీ వారు అంగీకరిస్తే ఒక Clause పెట్టి ఇప్పుడున్న Vice-Chancellor ను తొలగించి క్రొత్తవారిని వేయవచ్చు. కాని మేము 4 నెలల time. పొడిగించమని మాత్రం అడుగుతున్నాము. ఇందులో యూనివర్సిటీ ప్రజాస్వామ్య హక్కులకు ఏవిధంగా భంగం కలుగుతుందో నాకు అర్థంకావడంలేదు. నేను మొదటినుంచీ నా జీవితాన్ని ఈ యూనివర్సిటీలోనే గడిపానని ఈ సభలో ఇదివరకే మనవిచేసిఉన్నాను. అందుచేత ఆ విశ్వవిద్యాలయం హక్కును జాగ్రత్తగా కాపాడాలనే దృష్టితోనే ఈ బిల్లును తయారుచేయడం జరిగింది. దీనివల్ల నష్టంకూడా ఏమీలేదు. ఈ 4 మాసాల time ను పొడిగించి ఈ లోపల Vice-Chancellor ఎన్నికకు గాని, appointment కు కానీ అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఈ బిల్లులో ఆ అవకాశాన్నేమీ తీసివేయలేదు. Objects & reasons లో అవేచెప్పాము. యూనివర్సిటీ రిజిష్ట్రారు మాఅభిప్రాయం అడిగినప్పుడు: ఈబిల్లులో ఈవిధంగా ఉంది, మీరు తొందరపడక కొంచెం కాలవ్యవధి తీసుకుంటే మంచిదేమో నని సలహా ఇచ్చాము. తరువాత వారు సిండికేటులో resolution pass చేసి పంపించారు. ఆ resolution లో వారు ప్రభుత్వాన్ని 4 నెలల time పొడిగిస్తూ

ఒక ordinance issue చేయవలసిందిగా కోరారు. డిసెంబరు 7 వ తేదీ లోగానే శాసనసభ సమావేశం అవుతుంది గనుక, ఆ సభముందు ఈ విషయాన్ని పెట్టి సభ్యుల అభిప్రాయాలు తెలిసికోవాలనే ఉద్దేశంతోనే మేము ordinance ను issue చేయలేదు. ఇందులో యూనివర్శిటీ అటానమీని భంగంచేసి ప్రభుత్వం వారు executive order వేసి పంపించారనేది ఎంతమాత్రం నిజంకాదు. ఆ విధంగా చెప్పడం సత్యానికి చాలా దూరంగా వుందని నేను చెబుతున్నాను.

శ్రీ రామమూర్తిగారు చెప్పేది 'దీని వెనకాల ఏదో ఉంది' అని. వారికి ఎప్పుడూ వెనుకచూపేకాని, ముందుచూపులేదు. దానికి నే నేమిచేయను? ఇది మేము ముందుచూపుతో చేస్తున్న పని. వారు ఎప్పుడూ వెనక్కిచూస్తూ ఉంటారు. వెనకాల ఏదో నలుపు ఉందని, నలుపు చిత్రించుకుంటూ ఉన్నవారితో నేను ఏమీ argue చేయలేను. అంత suspicious గా ఉండవద్దని వారిని కోరుతున్నాను. ఆ విశ్వవిద్యాలయాభివృద్ధి విషయంలో వారికి ఆసక్తి ఎంతఉందో అంతకు పదిరెట్లు మాకూ ఉందని మనవిచేస్తూ, ఈనాడు ప్రభుత్వం తెచ్చిన ఈ University Bill ను approve చేయించమని సభవారిని తమ ముఖతా కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ముందు consideration ను voting కు పెట్టండి.

మిస్టర్ స్పీకర్: కాదండి. Bill errors తో ఉంది కాబట్టి, సవరణలు లేనిదే ముందుకు సాగడానికి వీలులేదు. అది అయిన తరువాత ఆ బిల్లును కొట్టి వేయడమా? ఉంచడమా? అనేది వస్తుంది. నేను సవరణలను allow చేస్తున్నాను. సవరణలు మీరూ move చేయవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: Second reading లో సవరణలు వస్తాయండి.

మిస్టర్ స్పీకర్: అసలు Bill irregular గా ఉన్నది. దానియొక్క wording కు సవరణలు పెట్టి తరువాత మిగతా విషయాలు ఆలోచించు కొందాము. ఏదో కొంచెం మార్చారు. నేను allow చేస్తున్నాను. జనవరి అని కొందరు, రెండు నెలలని కొందరు సవరణలు పెట్టారు. అందువల్ల ఈ చర్చ allow చేశాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: On a point of order Sir, సవరణలు ఎప్పుడు వస్తాయి? ఇంతకుముందు మీరు ఒక ruling ఇచ్చారు. మేము అంతా

అంగీకరించాము. House అంతా దానికి binding అయినప్పుడు ఇంకేమిటి? first stage అయిన తరువాత second stage లోనే సవరణలు రావాలి. ఎలాంటి సవరణలైనా సరే, second stage లో రానివ్వండి. Order లో ఉంటే అంగీకరించండి, లేకపోతే త్రోసివేయండి.

Mr. Speaker: I have re-considered and changed my mind, that the Bill as it is cannot be proceeded with because you are all objecting. Therefore, even in the first reading he must put it in a proper manner. I am allowing it because it is only a technical thing. So, first let it be over. The Members can vote them down if they like.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: తమరుకూడా re-consider చేశామన్నారు. బిల్లు సవరణ రూపంలో వస్తోందా? లేక మొదటి రూపంలోనే వస్తోందా? మరొక బిల్లు వస్తే, అసలుబిల్లు రూపమే మారిపోతుంది. రూపం, నామం ఎప్పుడు మారిపోతుందో; అందులో contents అవే ఉన్నప్పటికి అది వేరే బిల్లు అవుతుంది కాని original Bill మాత్రం కాదు.

మిస్టర్ స్పీకర్: అసలు substance ఏమీ మారలేదు గనుక, సవరణ చేయడానికి అంగీకరిస్తున్నట్లు ruling ఇచ్చాను. ఇక దానిపై చర్చ ఏమీలేదు. సాంకేతికంగా ఉన్న లోపాలను correct చేయడంతోటే ఇప్పుడు మీరు చేసిన arguments first reading కు వర్తిస్తాయి. Then I shall take the vote and then we proceed with other amendments. ఈ బిల్లుయొక్క స్వరూపాన్ని నేను అంగీకరిస్తున్నాను.

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): అధ్యక్షా, అసలు ఈ బిల్లుపై first reading పూర్తికాకుండానే అమెండుమెంట్సు రావడం అనేది మన రూల్సు ప్రకారం ఏ రూల్‌ను అనుసరించి వస్తున్నదో నాకు అర్థంకావడం లేదు. ఇప్పుడు ఈ బిల్లు యొక్క స్వరూపాన్నే మార్చే అవకాశం మీకు ఉన్నప్పటికీ అది గెజెట్టు కావలసిన అవసరం మన రూల్సు ప్రకారం ఉన్నది. బిల్లు స్వరూపాన్ని మార్చడానికి అవకాశం యిస్తూ, 1st stage లో అమెండు మెంట్సు పెట్టడానికి అవకాశం యిస్తే - contradiction ఉంటుంది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మార్చకపోతే second stage లో ఎట్లా మారుస్తారు? అప్పుడు టెక్నికల్‌గా, అనవసరంగా పోతుందేమో అని యిప్పుడే నేను allow చేస్తున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు : అసలు బిల్లుకు అమెండుమెంట్సు రావలసి ఉంటే second stage లోనే రావలసియున్నది. ఒక బిల్లును మీరు change చేయదలచుకొంటే అది క్రొత్త బిల్లు అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : Substantial amendments అన్నీ second reading లోనే వస్తాయి. ఇప్పుడు ఈ first reading లో టెక్నికల్ గా మాత్రం మార్చు కొందాం.

శ్రీ కె. సుబ్బారావు (హిందూపూర్ - జనరల్) : దీనిరూపంలో గాని, నామములో గాని ఏమీ తేడా లేదు నడకలో మాత్రం, చక్కగా ఒక పద్ధతిలో పోవడానికి మాత్రమే మనం మార్చుకొంటున్నాము. అట్లా మార్చే అధికారం స్పీకరుకు ఉంది. అలా మార్చినందువల్ల క్రొత్త బిల్లు ఏమీ అవదు.

మిస్టర్ స్పీకర్ : First reading లోనే ఈ బిల్లును proper form లో పెట్టిన తరువాత మనం proceed కావచ్చు. అందుకోసమని ఈ విధంగా చేస్తున్నాం !

Sri S. B. P. Pattabhi Rama Rao: Sir, please give your decision and ruling, I will abide by that.

Mr. Speaker: Yes.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, "ఫలానా రూలు ప్రకారం యిట్లా చేస్తున్నాను" అని మీరు చెబితే మాకు అర్థం అవుతుంది. ఇకనుంచి ఎప్పుడూ అట్లా చేయవచ్చు. ఏ రూలు ప్రకారమో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : Similar circumstances లో అట్లాగే చేయవచ్చు. It is general power of the Speaker. That is the rule. అందువల్ల మంత్రి గారు ప్రతిపాదించిన సవరణలను ఓటుకు పెడుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మమ్మల్ని దేనికి ఓటు చెయ్య మంటున్నారు? పాతదానికా ? లేక క్రొత్తగా అమెండ్‌మెంట్సుతో తీసుకొని వచ్చినదానికా ?

మిస్టర్ స్పీకర్ : అమెండ్‌మెంట్సు వచ్చినదానికి.

పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : Amended form ఎక్కడనుంచి వచ్చింది ? దానిని accept చేసినట్లేనా ?

మిస్టర్ స్పీకర్ : ఇష్టంలేకపోతే దానిని తిరస్కరించండి.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: అయితే ఓటు చేయమంటున్నారన్నమాట మీరు !

మిస్టర్ స్పీకర్: నేను దానిని allow చేశాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: Bill be taken into consideration అని అన్నారు.

మిస్టర్ స్పీకర్: With these technical corrections.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: అమెండ్‌మెంట్లుకు మరో నోటీసు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్: అమెండ్‌మెంట్సు వేరు, టెక్నికల్ కరెక్షన్స్ వేరు.

They are not substantial amendments as contemplated by you or to be introduced in the second reading. In the first reading itself we found there was a mistake; I myself had some doubt. To be clear and to commit no irregularity, I am allowing the words to be changed during the stage of the very consideration of the Bill. Therefore the Minister has moved the amendments.

The question is :

"For the existing long-title, substitute the following: 'A Bill to extend the term of office of the present Vice-Chancellor of the Andhra University'.

"For clause 1, substitute the following:
'This Act may be called the Andhra University (Extension of term of office of Vice-Chancellor) Act, 1958'.

"In clause 2, omit the words 'as amended by this section'."

The motions were adopted.

(Pause)

Mr. Speaker : I will now put the main motion to vote. The question is :

"That the Andhra University (Extension of term of office of Vice-Chancellor) Bill, 1958 be read a First time."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఓటుచేసిన దానిమీద మళ్ళీ చర్చ చేయడానికి ఎట్లా అధికారం ఉంటుంది ?

మిస్టర్ స్పీకర్ : You are mis-understanding. సరియైన form లో లేనిదానిని, form లో పెడుతున్నారు. Formలో పెట్టినదానిని consider చేయ వచ్చు. I am now going to the fundamental thing. I have allowed the words to be changed in the first reading. తరువాత substantial amendments పెట్టుకోవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా! మీ ముందు ఉన్న బిల్లు ఏ బిల్లు?

మిస్టర్ స్పీకర్ : అచ్చువేసిన బిల్లు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ బిల్లు defective గా ఉందని అంటున్నాము కాబట్టి, మరొక form లో ఆ బిల్లును తెమ్మన్నారు.

మిస్టర్ స్పీకర్ : అవును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ విధంగా తెచ్చారు. దానికి ఇంక అమెండ్ మెంట్సు ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ : మీకు ఇష్టం లేకపోతే కొట్టెయ్యవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఓటు చేయడం సంగతి అలా ఉంచండి. టెక్నికల్ గా పొరపాటుగా ఉన్న దానిని సరిజేసి తెమ్మన్నారు. తెచ్చారు. దానిపై యిక ఓటు చేయ నవసరంలేదు. అది ప్రొసీజరులో వచ్చిన పొరబాటు కాబట్టి మీ ఆర్డరుద్వారా దానిని సరిజేసినప్పుడు ఇక దానిపై ఓటింగు అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ : నేను allow చేశాను. మీరు చేస్తే ఓటు చేయవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! మాకు ఆ choice లేదు. మీ రూలింగుపై ఓటుచేసే అధికారం సభ్యులకులేదు. లేక అలా చేయవచ్చునా ? మీ రూలింగుపై ఓటు చేసే అధికారం ఉందా ?

మిస్టర్ స్పీకర్ : దీనిపై ఓటుచేసే అధికారం యిస్తున్నాను. తరువాత మీయిష్టం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ విషయమై మీ రూలింగు అడుగు తున్నాను. చెప్పినదే చెప్పవలసివస్తున్నందుకు క్షమించాలి. ఒక బిల్లు వచ్చింది. Defective form లో ఉంది. దానిని మీరు correct చేసి తెమ్మనమన్నారు. అలా తెచ్చినదానిని allow చేశాము అన్నారు. అలా allow చేసిన దానిమీద ఓటుచేస్తే మీ రూలింగుపై ఓటుచేసినట్లు అవుతుందికదా ?

మిస్టర్ స్పీకర్ : అట్లా అయితే ఓటు చేయకండి.

శ్రీ యం. యస్. రాజలింగం: మీ [illegible] సమస్య రాలేదు. ఇప్పుడు పెట్టిన motion మీద ఓటింగు జరుగుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా ......

మిస్టర్ స్పీకర్: అయిపోయిందికదా!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: [illegible] clarification [illegible] అడుగుతున్నాను.

Mr. Speaker: Yes! Please sit down. I will clarify. You can vote whether the Minister should be allowed to introduce these changes in the first reading. I have given my ruling and therefore I am going to take the vote.

దీనిపైన మళ్ళీ యిక question చేయకండి

శ్రీ పి. నరసింగరావు: అధ్యక్షా, నిన్న మీరు ఒక తీర్పు యిచ్చారు.

Mr. Speaker: Please sit down. Now I have allowed.

The question is:

"That the Andhra University (Extension of term of office of Vice-Chancellor) Bill, 1958 be read a first time."

The motion was adopted.

Sri S. B. P. Pattabhirama Rao: Sir, I move:

"That the Bill be read a second time."

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That the bill be read a second time".

The motion was adopted.

శ్రీ పి. నరసింగరావు: అధ్యక్షా, మొదట తీసుకొనివచ్చిన బిల్లును మార్చి యిప్పుడు తీసుకొని వచ్చారు. దాని form మారిపోయింది కాబట్టి మేము అమెండ్‌మెంట్సు పెట్టడానికి టైము కావాలి.

మిస్టర్ స్పీకర్ : అమెండ్‌మెంట్సు పెట్టండి.

శ్రీ పి నరసింగరావు : రేపటివరకు, ఆలోచించడానికి అవకాశం యివ్వమని కోరుతున్నాను.

Mr. Speaker: No. I am not going to allow.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- లేకపోతే మోజువాణిగా, ఓరల్‌గా move చెయ్యమనండి.

Clause 2

* *Sri P. Narasinga Rao* : Sir, I move :

"For the words '8th April 1959', substitute the words '8th January, 1959."

Mr. Speaker : Motion moved.

శ్రీ పి. నరసింగరావు : 8 4 59 కు బదులుగా 8-1-59 అనివుండాలని నేను ఒక amendment ను ఇచ్చాను చాలామంది గౌరవసభ్యులు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ వచ్చే బిల్లులు కూడా సరైనవి కావని, 1926 Act continue కావాలని చెప్పారు. ఉస్మానియా, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల చట్టాలను మార్చినా ఫరవాలేదు కాని దాదాపు 30 సంవత్సరములనుండి పనిచేస్తూ ఎంతో ఉన్నతస్థితియందు వున్న ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇప్పుడు disturb చేయకుండా వుంచాలనే మా ఉద్దేశము. కనీసము మూడు సంవత్సరాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలా పనిచేస్తుందో experimental గా చూచి తరువాత ఆ విధంగా చేస్తే బాగుంటుంది.

ప్రస్తుతం ఎన్నికలు జరగటానికి time లేదు. ఎన్నికలు జరపటానికైనా extend చేయక తప్పదని రామకృష్ణరాజుగారు చెప్పారు నేను ప్రవేశపెట్టిన సవరణ అంగీకరించే పక్షంలో 31 రోజుల కాలవ్యవధి వున్నది కనుక వైస్ ఛాన్సలర్ ఎన్నిక జరగటానికి అవకాశముంటుంది కనుక ప్రస్తుతము Proposed Andhra University Amendment Bill ను drop చేసుకొని నా amendment ను అంగీకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా, శ్రీ పి. నరసింగరావుగారు propose చేసిన amendment order లో వున్నట్లే మీరు భావిస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ : భావిస్తున్నాము. I have allowed.

Sri B. Yella Reddy : Sir, I move :

For the words "8th April 1959", substitute "end of December 1958."

Mr. Speaker : Motion moved.

శ్రీ బి. ఎల్లారెడ్డి: వైస్-ఛాన్సలర్‌ను ఎన్నుకోవటానికి లేదా appoint చెయటానికి ఒక procedure ను adopt చేయటం అవసరం. ముందు రాబోయే బిల్లులను దృష్టిలో పెట్టుకొని ఇది జరుగకుండా, ఇదివరకు వున్న procedure ను adopt చేయటం అవసరమని కొందరు సభ్యులు చెప్పారు. కాలవ్యవధి లేదని కొందరు సభ్యులు చెప్పినారు కనుకనే కాలవ్యవధికొరకు ఈ సవరణను నేను ప్రతిపాదిస్తున్నాను. దీనిని మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ ఇప్పుడున్నపరిస్థితులలో ఈ Bill pass కావాలి, ఎన్నికలుఉంటేనే బాగుంటుంది, ఎన్నికలు కాకపోతే ఈ బిల్లుకు ఇబ్బందికలుగుతుందని వారుచెప్పారు. ఈ ఉద్దేశం తోనే రాబోయే బిల్లునుకూడా వారు నడుపుతారని 'మేము' విశ్వసిస్తున్నాము. మమ్ములను గురించి వారు "మీరు" అని సంబోధించి ప్రసంగించారు కనుక వారు ప్రభుత్వపక్షానికి చెందినవారని మేము భావిస్తున్నాము. ఎన్నికలు జరగాలనే అభిప్రాయమే వారికివుంటే 'వారి' ప్రభుత్వమునుకోరి దానిని objects and reasons లో చెప్పిస్తే ఎవరికీ అభ్యంతరము వుండదు. అందరూ ఏకగ్రీవముగా ఆమోదించగలుగుతారు ఎన్నికలు జరగాలని రామకృష్ణరాజు గారు చెప్పినదానిని బలపరుస్తూ ఎల్లారెడ్డిగారు ప్రతిపాదించిన సవరణను బలపరుస్తూ వెంటనే ఎన్నిక జరగటం అవసరమని నేను భావిస్తున్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: గోపాలకృష్ణయ్యగారు సందేహపడనవసరం లేకుండా రాబోయేబిల్లునుగురించి నా అభిప్రాయం ఇదివరకే చెప్పాను. ఎన్నికలకు బదులు నామినేషన్ పద్ధతి ఉండటమే మంచిదని నా భావము. ఒకవేళ ప్రతిపక్షసభ్యులు కోరినట్లు ఎన్నికలు జరగటానికైనా అవకాశం ఉండాలి కదా అనే ఉద్దేశ్యముతో మాట్లాడాను గాని ఎన్నికలు జరగాలనేది నా అభిప్రాయము కాదు, అదే అభిప్రాయాన్ని సెలక్టు కమిటీకి పోకముందు ఈ సభలో ఇదివరకు తెలిపాను. అదే ఉద్దేశ్యముతో సెలక్టు కమిటీలో గవర్నమెంటును support చేశాను. అంతేకాని ఎన్నికలు జరగాలనేది నా అభిప్రాయం కాదని, ఆ విషయంలో పొరబాటుపడవద్దని గోపాలకృష్ణయ్యగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఎల్లారెడ్డిగారి సవరణను బలపరుస్తూ నేను మాట్లాడుతున్నాను. తమ గురించి పొరబాటు పడవద్దని రామకృష్ణ

రాజుగారు చెప్పారు. పొరబాటుబడే అభిప్రాయం మాకు ఎప్పుడూలేదు ఆంధ్రా యూనివర్శిటీ ఆక్టు అమలు జరిగినా, క్రొత్తగా amend అయిన Act అమలు జరిగినా రెగ్యులర్ కోర్సుగా ఆచరణలోనికి వచ్చినప్పుడు ఎన్నికలను పూర్తిగా రద్దుచేస్తామా ? లేదా? అనేది మనము ఆలోచించవలసివుంది. కొన్ని సంవత్సరాలనుండి ఎన్నికలు జరిగి పనిచేస్తున్న ఆంధ్రయూనివర్శిటీకి సెనేటర్లు గాని, వైస్ ఛాన్సలర్ గాని కోరకుండానే నాల్గునెలల కాలము ఎందుకు extend చేస్తున్నారో తెలియటంలేదు. ఎన్నిక జరిగితే వచ్చే ప్రమాదము ఏమిటో మంత్రిగారు వివరిస్తే మంచిది. ఎన్నికలు జరిపితే తలక్రిందులయ్యే పరిస్థితు లేవైనా వుంటే తెలియజెయ్యమనే మేము మంత్రిగారిని అడుగుతున్నాము.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఎవరినీ ఎట్టి confusion లోనూ పెట్టాలనేఉద్దేశ్యం మాకు లేదు. విశ్వవిద్యాలయం చక్కగా నడవాలనే మా కోర్కె. అనుభవంవున్న వ్యక్తినే మరో నాల్గుమాసాలపాటు ఆ పదవిలో వుంచి, తదుపరి శాసనసభ నిర్ణయించిన విధంగా చేస్తే బాగుంటుందని మా అభిప్రాయము. నాల్గుమాసాల గడువు ఎక్కువ కాదు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 6 మాసాల గడువు నిచ్చాము. ఆంధ్రకు 4 మాసాలే ఇచ్చాము. ఆ నాల్గుమాసాలలోనే పూర్తిచేయాలనే మా ఉద్దేశ్యము. ఈ లోపలనే ఎన్నికలను జరిపించవచ్చు. అందుచేత ఈ ఆక్టులో వున్నప్రకారము అంగీకరించవలసిందిగా గౌరవసభ్యులను కోరుచున్నాను.

Mr. Speaker : I shall now take up the amendments. I shall first put the amendment of Sri Baddam Yella Reddy to vote. The question is :

> "For the words '8th April, 1959' substitute 'end of December 1958'."

(The motion was declared negatived)

Sri P. Narsinga Rao : I demand a division.

The House then divided.

Ayes ... 21 — Noes 54

The motion was negatived.

Mr. Speaker : I shall now put the amendment of Sri P. Narsingarao to vote. The question is :

> "For the words '8th April 1959' substitute '8th January 1959'."

(The motion was declared negatived)

Sri B.Ratnasabhapathi: I demand a division.

The House then divided.

Ayes ... 21 — Noes ... 56

The motion was negatived.

Mr. Speaker: The question is:

"Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 1.

Mr. Speaker: The question is:

"Clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Short Title

Mr. Speaker: The question is:

"Short title do stand part of the Bill."

The motion was adopted.

The Short Title was added to the Bill.

Sri S. B. P. Pattabhi Rama Rao: I beg to move:

"That the Andhra University (Extension of term of office of Vice-Chancellor) Bill, 1958, be read a third time, and passed."

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra University (Extension of term of office of Vice-Chancellor) Bill, 1958, be read a third time and passed."

The motion was adopted.

THE OSMANIA UNIVERSITY BILL, 1958 (AS REPORTED BY THE JOINT SELECT COMMITTEE)

Sri S. B. P. Pattabhi Rama Rao : Mr. Speaker, Sir, I beg to move :

"That the Osmania University Bill, 1958, L. A. Bill No. 14 of 1958, as reported by the Joint Select Committee be read a second time."

The hon. Members have before them the report of the Joint Select Committee on the Osmania University Bill, 1958 along with the Bill as amended by the Joint Select Committee. The report of the Joint Select Committee explains briefly the principal changes proposed by the Select Committee. I leave it to the House to discuss the Bill and pass it.

Mr. Speaker : Motion moved.

*శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు మొదట ఈ బిల్లును ప్రవేశపెట్టి సెలెక్టు కమిటీకి పంపించినప్పుడు బిల్లులో ఉండే లోపాలను గురించి చాలామంది గౌరవసభ్యులు హెచ్చరించడం జరిగింది. సెలక్టు కమిటీవారు బిల్లులోని లోపాలను సవరించి ప్రజాస్వామిక సూత్రాలమీద ఆధారపడి ఒక సమగ్రమైన బిల్లును ఈ సభముందు తీసుకువస్తారని ఆశించడం జరిగింది. కాని ఈరోజు ఈ సెలక్టు కమిటీ రిపోర్టును, ఈ బిల్లు స్వరూపాన్ని చూస్తే సభ్యులు ఇదివరలో సూచించిన లోపాలనుగురించి ఆలోచించకుండా ఇంకా ఎక్కువ అభివృద్ధి నిరోధకంగాను undemocratic గాను దీనిని రూపొందించినట్లు బోధపడుతుంది. ఉస్మానియా యూనివర్శిటీ ఛార్టర్‌ను సవరించే విషయమై గత రెండు సంవత్సరములు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు తెలంగాణా ప్రజలు జరిపిన ఆందోళన ఫలితంగా ఒక మంచి చట్టమును ప్రభుత్వము తీసుకొనివస్తుందని ఆశించడం జరిగింది. ఈ బిల్లు ఇదివరలో ప్రవేశపెట్టకముందు, తెలంగాణా నాయకులమని చెప్పుకొనేవారు, మంత్రివర్గములోని మంత్రిగారు విద్యార్థులు ఆందోళన జరిపిన సందర్భంలో గొప్ప గొప్ప హామీలు ఇవ్వడం జరిగింది.

కొద్ది కాలంలోనే యీ ఉస్మానియా యూనివర్శిటీ పాత ఛార్టరును మార్చి Vice-Chancellor ఎన్నిక జరిపిస్తామని హామీ యివ్వడం కూడా జరిగింది. దాదాపు ఆరేడుమాసాలు యీ బిల్లు ఎప్పుడు ఏ క్షణంలో వస్తుందోనని మేము చూశాము. కాని ప్రభుత్వం యీ బిల్లును తేవడానికి దాదాపు ఒక సంవత్సరం కాలం తీసుకొన్నది. ఇదివరకు వారిచ్చిన హామీల ప్రసక్తి లేకుండా

కొన్ని provisions సభముందు ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణకు బిల్లు ప్రచురించబడిన సందర్భములో కొన్ని విషయములుండెను. ప్రజాభిప్రాయ సేకరణకు సమర్పించిన బిల్లులో Pro-chancellor గురించి ఒక provision వుండెను. ప్రజాభిప్రాయ సేకరణకై చేసిన ప్రచురణ సమయము గడచిన తరువాత యీ బిల్లు యీ సభముందు వచ్చినప్పుడు Pro-chancellor ప్రసక్తి యీ బిల్లునుండి తీసివేయడం జరిగింది. కాని అనవసరమని ప్రజలు భావించిన Pro-chancellor ను గురించిన ఒక provision ను సెలెక్టు కమిటీనుంచి వచ్చిన యీ బిల్లులో పెట్టారని చెప్పడానికి విచారంగా వుంది యూనివర్శిటీ విషయమై సభ్యులు శాసనసభలో ప్రశ్నల రూపంలో అడిగినా, బడ్జెటు చర్చలలో ప్రస్తావించినా విద్యాశాఖ మంత్రిగారు, "యూనివర్శిటీలు autonomous bodies, వాటి వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికి వీలులేదని ఎన్నో గొప్ప విషయాలు చెప్పేవారు. కాని అటువంటి autonomous bodies యొక్క administrative Committees యొక్క స్వరూపంలో undemocratic గా వాటి autonomy కి భంగం కలిగించే provisions యీ బిల్లులో ఎన్ని వున్నాయో మనకు అర్థం అవుతుంది. ఇంతకు పూర్వం వున్న ఉస్మానియా యూనివర్శిటీ ఛార్టరులోనూ మొదట ప్రచురించిన బిల్లులోనూ మొత్తం university కి సంబంధించిన ప్రొఫెసర్లు అందరూ సెనేటు సభ్యులుగా వుండడానికి అవకాశం వుండెను కాని సెలెక్టు కమిటీకి పోయిన తరువాత మొత్తం ప్రొఫెసర్లకి సెనేటు సభ్యులుగా వుండడానికి వీలులేకుండా కేవలం 8 మంది ప్రొఫెసర్లు మాత్రమే సెనేటు సభ్యులుగా వుండడానికి అవకాశం కల్పించబడ్డది. అకాడమిక్ వాతావరణం మన యూనివర్శిటీలలో వుండాలని ఒకవైపు అనుకుంటూ, రెండోవైపు అటువంటి విషయం వచ్చినప్పుడు రాధాకృష్ణన్ కమీషను రిపోర్టును వల్లెవేస్తూ వున్నారు. యూనివర్శిటీలో, సెనేటులో, అకాడమిక్ కౌన్సిలులో, సిండికేటులో అకాడమీషియన్లకు ఎక్కువ weightage వుండాలి అని రాధాకృష్ణన్ కమీషనువారు తమ నివేదికలో నొక్కి వక్కాణించారు. ఆ అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మొత్తం ప్రొఫెసర్లు సెనేటు సభ్యులుగావుండే దానిని తగ్గించి, nominated members ను ప్రభుత్వశాఖాధికారులను, విద్యాశాఖ డైరక్టరును, విద్యాశాఖ కార్యదర్శిని, ఆర్థికశాఖ కార్యదర్శిని విద్యారంగానికి ఏమాత్రం సంబంధంలేని వారి సంఖ్య హెచ్చించడం జరిగింది. ఈ బిల్లు మొదట ప్రవేశపెట్టినప్పుడు ఛాన్సలరు వైస్ ఛాన్సలరును నామినేటుచేసే పద్ధతిని చాలమంది గౌరవ సభ్యులు వ్యతిరేకించారు. ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, డాక్టర్ వి. యస్. కృష్ణాగారు "వైస్-ఛాన్సలరును నామినేటుచేస్తే నామినేటెడ్ వైస్-

ఛాన్సలరుకు సెనేటుకు తగాదాలు రావచ్చుననీ, సెనేటు confidence లేని వైస్-ఛాన్సలరు యూనివర్సిటీ వ్యవహారాలను నడిపించడం సమంజసం కాదు" అని అన్నారు. కాబట్టి elected Vice-Chancellor వుంటే Senate confidence అతనికి వుంటుందనీ, యూనివర్సిటీవ్యవహారాలను సక్రమంగా నడిపించే అవకాశం వుంటుందనీ వారు అభిప్రాయపడ్డారు. శ్రీ గోవిందరాజులు నాయుడుగారు మదరాసు pattern కావాలన్నారు. విద్యారంగంలో విశేషంగా పేరు పొందిన వారు, మరికొందరు గౌరవ సభ్యుల కూడా తమ అభిప్రాయంలో ఎన్నిక వుండాలన్నారు. ఈ అభిప్రాయాలన్నింటినీ మన్నించకుండా నామినేషను పద్ధతి ప్రవేశపెట్టడం బాగుగా లేదు. ఈ దశలోనైనా ఆంధ్ర యూనివర్సిటీలో వున్న విధముగా ఎన్నిక provision అవలంబించాలని తెలంగాణా ప్రజలందరూ కోరుతున్నారు. ఏమీ బాగుగాలేదని అనుకున్న చార్టరులోనే Senate లో విద్యాశాఖ కార్యదర్శికి, మరికొందరు ఉద్యోగస్తులకు అవకాశం లేకుండెను. కాని యిప్పుడు తెచ్చిన బిల్లులో నామినేటెడ్ సభ్యుల శాతము చూస్తే Senate కేవలం ప్రభుత్వ departmental body గా, రూపొందించబడింది. దానిలో యూనివర్సిటీ విద్యకు సంబంధించిన విషయాలను సమగ్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. అదే విధముగా Syndicate లో కూడా ప్రభుత్వం nominate చేసినవారికే ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వడం జరిగింది. అంతేకాక Senate కు జిల్లాబోర్డు సభ్యులు ఒక్కొక్క ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం కల్పించబడింది. తెలంగాణాలో గత ఏడెనిమిది సంవత్సరాలుగా జిల్లా బోర్డులకు ruling party నియమించిన సభ్యులే వున్నారు. వాటి భవిష్యత్తును నిర్ణయించే బిల్లు ఎన్నటికి వస్తుందో ఎవరూ చెప్పలేరు. కాని యీ బిల్లు ప్రకారం Senate కు ఎన్నికలు జరిగితే జిల్లా బోర్డులలోను nominated సభ్యులు ఎన్నుకున్నవారే రావడానికి అవకాశం వుంది. ఇది ఆ విధంగా reactionary రూపంలో వుంది కాబట్టి మార్చాలని ఎంత వాదించినా ప్రభుత్వ పక్షంవారు వినక ఆ రూపంలోనే మన ఎదుట బిల్లును ప్రవేశపెట్టారు.

తరువాత medium of instruction గురించి చెప్పాలి. రాధాకృష్ణన్ కమిషనువారు విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా ప్రాంతీయభాష వుంటే బాగుంటుందని అభిప్రాయపడడం జరిగింది. దీనికిగాను ఒక సవరణ ప్రతిపాదించడము జరిగింది. గాని ఆ సవరణను ప్రభుత్వము అంగీకరించలేదు. కనీసము 10 సంవత్సరములలోగా యూనివర్శిటీలలో విద్యాబోధన తెలుగులో జరిపించాలని మరొక సవరణ పెట్టినాము. కాని ప్రభుత్వ పక్షమువారు యీ సవరణను కూడ త్రోసిపుచ్చి, పూర్వము

నుంచి వస్తున్న ఆంగ్ల భాషలోనే విద్యాబోధన జరుగవలెనని తీర్మానించడము జరిగెను. ఈ విధముగా Vice-Chancellor nomination గురించిగాని, Syndicate, Senate లకు members ను nominate చేసే విషయములోగాని, లేక medium of instruction మాతృభాషగా ఉండవలెనన్న విషయములో గాని చేసిన సూచనలను మన్నించక undemocratic గా యీ బిల్లును మనముందు ప్రవేశపెట్టడము జరిగింది. Vice-Chancellor's appointment గురించి ఎన్ని కలలో Power Politics, Party Politics వస్తాయనే అభిప్రాయముంటె checks, counter-checks పెట్టి సెనేటు నామినేట్ చేసిన ముగ్గురులో ఒకరిని Vice-Chancellor గా nominate చేయవచ్చును. ఈ విధముగా కాకుండా Vice-Chancellor ను nominate చేసే విషయంలో ఏకాభిప్రాయము కుదరకపోతే Chancellor ఆ పదవికి తన యిష్టమువచ్చిన వారిని nominate చేయవచ్చునని ఆ discretionary power, Chancellor గారికే యివ్వడము జరిగింది. ఈ విధమయిన డొంకమార్గాన ప్రభుత్వము తమ యిష్టమువచ్చినవారిని Vice-Chancellor గా నియమించే అవకాశమున్నది. అంతేగాకుండా తమ అధికార ప్రాబల్యాన్ని నిలబెట్టుకొనే అవకాశమును కూడ యీ బిల్లు ప్రభుత్వమున కిస్తున్నది. అందుచేత ప్రజాభిప్రాయాన్ని, సభ్యుల అభిప్రాయాన్ని, గుర్తించవలెనని, ముఖ్యముగా షుమారు 25 లేక 30 సంవత్సరములనుంచి సనాతన సాంప్రదాయములు అనుసరిస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లును Select Committee కు re-commit చేసి తగు విధముగా democratic సూత్రాలను ప్రాతిపదికగా చేసుకొని, బిల్లులో మార్పులుతీసుకొని వచ్చి యీ సభలో ప్రవేశపెట్టినచో బాగుండునని నా అభిప్రాయము. అందుచేత యీబిల్లును Select Committee కు re-commit చేసి more democratic గా వుండేటట్టున్నూ, Government interference - Vice-Chancellor నియామకములో లేకుండా చేసి, తగు మార్పులు తీసుకొనిరావలెననీ తమ ద్వారా ప్రభుత్వము వారికి మనవిచేస్తూ యింతటితో ముగించుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : 'to re-commit to the Select Committee' అని, 'for the following reasons' అని సవరణ యిస్తే సక్రమంగా ఉంటుంది.

*శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి) : అధ్యక్షా, ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు, జాయింట్ సెలెక్టు కమిటీ రిపోర్టు యీ సభవారి ముందు వున్నవి. ఇంతకుముందు యీ బిల్లు యీ సభవారి ముందు ప్రవేశపెట్టబడినప్పుడు చాలాదీర్ఘముగాచర్చలుసాగినవి. Select Committee లో వచ్చిన వాదనలన్నింటిని బాగుగావిచారించి బిల్లును తగువిధముగా సంస్కరించు

కుంటామని చాలా ఆశించినాము. Select Committee లో కూడ మేము సాధ్యమయినంతవరకు ప్రయత్నించినాము. గాని దురదృష్టవశాత్తు Select Committee లో మేము సూచించిన దాదాపు అన్ని సవరణలే గానివ్వండి, ప్రతిపాదనలే కానివ్వండి, సలహాలే కానివ్వండి, అధికారబలముగల ప్రభుత్వము వాటిని త్రోసిపుచ్చినది. అంతే కాకుండా బిల్లును యధాప్రకారముగానేవుంచి చాలా అన్యాయమయిన మార్పులు చేర్పులు ప్రవేశపెట్టడము జరిగింది. అందుచేత యీ బిల్లును అభివృద్ధి పరచి ప్రజలకు ఉపయోగ పడేటట్లు చేయలేదని స్పష్టముగా కనుపిస్తున్నది. ముఖ్యముగా విశ్వవిద్యాలయాల చట్టములు వచ్చినప్పుడు మంత్రులు తదితరులు కూడ భారతదేశములో వున్న యితర విశ్వవిద్యాలయాల నిబంధనలు పై దేశాలలో వున్న నిబంధనలను ఆధారముగా చేసుకొని వాదించడము జరుగుతున్నదేగాని అసలు మన అవసరాలు యేమిటో కూడ కొద్దిగాఅయినా గమనించలేదనే విషయము స్పష్టమగుచున్నది. అంతేకాదు పాతకాలమునుంచి వస్తున్న bureaucratic పద్ధతినే గ్రుడ్డిగా అనుకరించి, బిల్లును ప్రజాస్వామ్య అవసరాలకు అనుగుణముగా సంస్కరించడానికి నిరాకరించడము అభివృద్ధి నిరోధకమే అవుతుంది. సామ్రాజ్యవాదులు పరిపాలన సాగించిన కాలములో వారి అవసరములకనుగుణ్యముగా ఒక ఫక్కీలో విశ్వవిద్యాలయాల ఛార్టరులు తయారుచేయ బడినవి. ఇగ్లండు మొదలగు దేశాలలోవున్న చట్టాల ననుసరించి యిచ్చట ఛార్టులు చేయబడినవి అంతేకాకుండా అప్పుడధికారములోవున్న యీ సామ్రాజ్య వాదులు తమ కిష్టమున్నవారిని అధ్యాపకులుగాను, వైస్-ఛాన్సలర్లుగను నియమించి, విద్యాబోధన తమకు అనుకూలముగా వుండేటట్లు గరపించి, యీ విశ్వవిద్యాలయములను తమ గుప్పిటలో నుంచుకొని మనదేశము విద్యారంగములోనూ, సాంస్కృతిక రంగములోను అభివృద్ధి చెందకుండా చేసినారు అందుచేత స్వరాజ్యము వచ్చిన తరువాత యీ bureaucratic పద్ధతికి స్వస్తిచెప్పి మన ప్రజల కవసరమయిన విధముగా సంస్కరించు కొంటామని ఆశించినాము. విప్లవాత్మకమయిన మార్పులు వస్తాయని ఏమిరు కూశాము సనాతనముగావున్న జాతీయ అవసరాలను దృష్టియందు వుంచుకొని సంస్కరించు కొంటామని ఆశించినాము గాని స్వరాజ్యము వచ్చి 10 సంవత్సరములు అయినప్పటికి యింకా బురాక్రటిక్ పద్ధతిలోనే ప్రభుత్వ కార్యకలాపాలు నడుస్తున్నవి. ఈ యూనివర్శిటీ బిల్లులో కూడ అదే ధోరణి వ్యక్తమవుచున్నది. ఒక ముఖ్యమయిన విషయమేమంటే, హైదరాబాదులో యీ ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రాముఖ్యతగల విశ్వవిద్యాలయముగా పేరుగాంచి పనిచేస్తూ వచ్చినది. కాని ఒక నిరంకుశ

ప్రభుత్వము చేతిలో అధికారము వుండుటచేత ఆ ప్రభుత్వము జారీచేసిన ordinancesను ఫర్మానాలననుసరించి యీ విశ్వవిద్యాలయాన్ని నడిపించవలసి వచ్చినది. దానికి తగిన constitution లేకుండా వుండెను. అటువంటి వస్తుతులు మారిపోగలవని యిచ్చటవున్న అధ్యాపకులు, తదితర పండితులు ఆశించుతూ వచ్చినారు. ఈ విషయము తప్పకుండా దృష్టిలో పెట్టుకొనవలసివుంటుంది. ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాత యీ బిల్లులో చాలా మార్పులు వస్తాయని అనుకున్నాము. కాని రాలేదు. పైపెచ్చు ఆందోళనకరమయిన పద్ధతులు అవలంబించడము జరిగింది. విద్యార్థులుకూడ ఈ విశ్వవిద్యాలయ నిబంధనలలో ప్రజాస్వామిక సూత్రాలననసరించి మార్పులు కావాలని ఆందోళన చేసినారు. ముఖ్యముగా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల చట్టముల నను సరించి ఉస్మానియా విశ్వవిద్యాలయ చార్టర్ కూడ సవరింపబడగలదని ఆశించడము జరిగింది. ఆ విధముగానే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా శ్రీ డి. యస్. రెడ్డిగారు నియమితులైనప్పుడు వచ్చిన వాగ్వివాదాలను మనము గమనములోనికి తీసుకొనకుండా యిచ్చటి పరిస్థితులను సంస్కరించడము సాధ్యము కానే కాదు. అసలు యీ విశ్వవిద్యాలయానికి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు నియామకము జరిగినప్పుడు యిక్కడ ప్రజాభిప్రాయాన్ని, మేధావుల అభిప్రాయాలను దృష్టిలోనికి తీసుకొనివుండ లేదు. మఱియు ఆ నియామకమములోనయిన యిక్కడ వుండే మేధావులలో ఒకరిని ఎన్నుకుంటే అభివృద్ధి కాంక్షించినట్లయి వుండెడిది. అంతేకాకుండా అసలు విశ్వవిద్యాలయానికే మంచి charter ను తయారుచేసి ప్రజలకు అంద జేసినవారమగుదుము.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని సమస్య వచ్చినపుడు nomination పద్ధతిని బిల్లులో తెచ్చిపెట్టారు. ఒక్క ఉస్మానియా యూనివర్సిటీకే కాదు. ఆంధ్ర, తిరుపతి విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల ఎన్నికను తొలగించి nomination పద్ధతిని ప్రవేశపెడుతూ బిల్లు ప్రవేశపెట్టారు. దానికి వ్యతిరేకముగా చర్చించడము జరిగింది. Select Committee లో కూడ గట్టిగా వాదించడము జరిగింది. దీనిలో మార్పు తీసుకొనిరావడానికి పట్టుపట్టితే అధికారపార్టీ ఏమాత్రము అంగీకరించలేదు. Syndicate వారు ఇద్దరిని, గవర్నరుగారు ఒకరిని nominate చేస్తే వారి ముగ్గురిలోనుంచి ఇష్టమువచ్చిన ఒకరిని గవర్నరు ఎన్నుకొంటారు. గవర్నరు Chancellor గా వుంటారంటే వివరాలకు పోవలసిన అవసరము లేదనుకొంటాను. సంప్రదాయములు స్పష్టముగా చెపుతున్నవి. గవర్నరు సాధారణముగా ప్రభుత్వముయొక్క సలహాపైన వ్యవహరిస్తూ వుంటారు

గవర్నరు విశ్వవిద్యాలాయానికి Chancellor గా వున్నారంటే వారు చేయవలసిన పనులు చాల వున్నవి. గవర్నరుగారి చేతిలో అనేక appointments, అనేక కార్యక్రమాలు పెట్టాము. వారు తమంత తామే చేయడములేదని, గవర్నమెంటు సలహాపైన మాత్రమే కార్యక్రమం నడుస్తున్నదని వాస్తవముగా ఆచరణలో అందరు అంగీకరిస్తున్నదే. Vice-Chancellor ను కూడ గవర్నరు appoint చేస్తున్నారు. Vice-Chancellor కు అనేక అధికారములు వుండాలని అనే వారిలో మేము ఒకరము. వారు నామమాత్రముగా ఉండాలని, వారికి అధికారాలు వుండకూడదనీ ఎవ్వరూ అనరు. ఒక విశ్వవిద్యాలయాన్ని control చేయాలంటే దానికి తగిన అధికారాలు వారి చేతుల్లో పెట్టడము అవసరము. ప్రజాస్వామ్యసిద్ధాంతాలు వల్లించడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టవలసిన అవసరంఉన్నది. ఒక మనిషికి విస్తృతమైన అధికారాలు ఇచ్చేటపుడు అతనిపైన check గా బాధ్యతగల ఒక body కి వుండాలి. అందుచే Vice-Chancellor ను ఎన్నుకోవాలిఅన్నది గుర్తించాలి. Senate Vice-Chancellor ను ఎన్నుకుంటే వారు Senate కు బాధ్యులుగా వుంటారు. Senate, Syndicate ను ఎన్నుకొంటే Syndicate executive గా పనిచేస్తూ Senate కు బాధ్యతగా పని చేస్తుంది. కాని ఈ సూచనను పూర్తిగా వ్యతిరేకించడము జరిగింది. మద్రాసు విశ్వవిద్యాలయములోని పద్ధతినయినా అంగీకరిస్తారేమో అంటే అదీలేదు. సెనేట్ వారు 3 పేర్లు సూచిస్తే అందులోనుంచి ఒకరిని nominate చేస్తే ఉపయోగముగా వుంటుంది. ఆ పద్ధతిని పూర్తిగా త్రోసివేయడము జరిగింది. ఈ సలహాలు ఒక్క ప్రతిపక్షము తరఫునుంచే వచ్చినవి కావు. పెద్దపెద్ద విద్యావేత్తలు, ఉపాధ్యాయులు ఈ బిల్లుమీద వారి సలహాలను యిచ్చారు. ఈ బిల్లును ఎవరు ఆహ్వానించలేదు. ఎన్నికల పద్ధతిని తొలగించకూడదని చెప్పారు. Senate అభిప్రాయాలుకూడ ఇట్లానే కనపడుతున్నవి. ఇది ఒక గ్రూపు రాజకీయాలకు, party రాజకీయాలకు దారితీసి పవిత్రమైన విద్యావేదికను కలుషితం చేస్తున్నది. ప్రభుత్వం కావాలని జోక్యము కల్పించుకొని కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాలని చేస్తున్నారనడములో సందేహములేదు. వారి ఉద్దేశ్యమదే అని చెప్పవచ్చును. విశ్వవిద్యాలయాలకు autonomy కావాలని మంత్రిగారు చెప్పారు. ఏ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విషయము వచ్చినా "అది autonomy కి సంబంధించిన విషయం; దానిలో మేము జోక్యంకల్పించుకోము, ప్రతివిషయం వారికి విడిచిపెడతాము" అని పదేపదే చెబుతూవుంటారు. విశ్వవిద్యాలయాలకు autonomy ని యివ్వడం మంత్రిగారు అంగీకరించినందుకు సంతోషించుచున్నాము. కాని ఆచరణలో విశ్వవిద్యాలయానికి autonomy ని లేకుండా తగిన కట్టుదిట్టాలు చేస్తున్నారు. అధికార పార్టీవారు తమకుతోచినట్లు చేయ

డానికి ప్రయత్నిస్తున్నారు. కాని నిజముగా autonomy ని కలుగజేయడము లేదు. Senate లో చాలవరకు nominated సభ్యులు వుంటున్నారు. Syndicate లో nominated సభ్యులు వుంటున్నారు. Nominate చేయబడిన సభ్యులు అందరూ కూర్చొని చేసేది మనకందరకు తెలిసినదే. ప్రజాస్వామిక పద్ధతులలో సెనేటుకు బద్ధులుగావుండి చేసిన నిర్ణయాలు కావని మనకు సులభముగా అర్థమవుతుంది. రాధాకృష్ణన్ కమిషన్ రిపోర్టుగురించి చర్చ వచ్చింది. వారు తమ రిపోర్టులో ఇతమిత్థముగా ఒక మార్గాన్ని సూచించలేదు. Chancellor యూనివర్సిటీకి బాధ్యులుగా వుండాలికాబట్టి వారిని Senate ఎన్నుకోవాలి. అందరి విశ్వాసాన్ని సంపాదించుకుంటే గాని అతను జయప్రదముగా పనిచేయ లేడు. రాధాకృష్ణన్ రిపోర్టుకు వక్రభాష్యము చేసి తమకుపీలుగావుండునట్లు అర్థము చేయించుకొని సమర్థించుకొంటూ రావడము జరుగుతున్నది. ఇది అన్యాయమని తమద్వారా మనవి చేస్తున్నాను. యూనివర్సిటీ administration విషయము వచ్చినపుడు autonomy అన్నది Vice Chancellor నియామకము ద్వారా పోతున్నది. syndicate కు సభ్యులను నియామకము చేసేటప్పుడు తమకు యిష్టమువచ్చిన వారినే nominate చేసుకొనడానికి అవకాశములువున్నవి. senate చేసిన నిర్ణయాలను Vice Chancellor ధిక్కరించడానికి అవకాశములు వున్నవి. Chancellor గా గవర్నరుకు అనేక అధికారములు యిచ్చాము. ప్రజాస్వామికము అనుకొంటున్నపుడు అధికారి ఎవరు అని పరిశీలించాలి. అధికారి చేయు అక్రమనిర్ణయాలకు, పొరపాట్లకు control గా ఏది పని చేస్తుంది? ఏ stage లో check చేయడానికి అవకాశములు వున్నవి? అనే ప్రశ్నలకు సమాధానమీయవలసి ఉంటుంది. అనేక చిక్కులతో కూడిన provisions ను create చేసి కడకు ప్రజాస్వామ్య మనేది ముఖ్యంగా చేయడము జరుగుతున్నది. బిల్లు ఆచరణలో ప్రభుత్వము తమకు తోచినట్లు చేస్తున్నది. ప్రభుత్వమే విశ్వవిద్యాలయాన్ని నడుపుతోంది. యూనివర్సిటీ స్వతంత్రముగా వ్యవహరిస్తుందని ఈ బిల్లు ద్వారా అనుకోవడం శుద్ధ పొరబాటు అని మనవిచేయక తప్పదు. Autonomy అన్నంత మాత్రాన అసలు విశ్వవిద్యాలయావిధానములోని మూల సిద్ధాంతాలకు, నిర్ణయాలకు ప్రభుత్వమునకు సంబంధము లేదని ఎవ్వరూ అనరు. ప్రభుత్వము కొన్ని ముఖ్య నిర్ణయాలు చేయాలి. Broad policies ను outline చేయాలి. దానికి యూనివర్సిటీ వారు బద్ధులుగా వుండి పనిచేయక తప్పదు. కాని స్థానిక సమస్యలు వచ్చినపుడు, Academic questions వచ్చినపుడు వారు స్వతంత్రముగా నిర్ణయించుకొనే అధికారము ఇవ్వకపోతే విశ్వవిద్యాలయాలకు అడ్డుతగిలి అన్యాయము చేసినవార మవుతామని తమ ద్వారా మనవి చేస్తున్నాము.

[The House then adjourned till Nine of the Clock on Wednesday, the 26th November 1958.]